# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 31, ఆగష్టు , 2023 16 పేజీలు




## ప్రేమానురాగాలకు ప్రతీక..
# రక్షా బంధన్

2లో..

**జనగామ, ప్రభాతవార్త :** అన్నా చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు తెలిపే పండుగ రక్షాబంధన్. ఒకప్పుడు రాఖీ పండుగను ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ సోదరీ సోదరుల అనురాగానికి ప్రతీకగా మారింది. జాతీయ పండుగలా దేశవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. సోదరులు క్షేమంగా ఉండాలని అక్కా చెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమ, ఆప్యాయతలను చాటుకుంటారు. ఇదే సందర్భంలో సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇస్తారు. శ్రావణమాసంలో వచ్చేరక్షాబంధన్‌ను గురువారం జిల్లాలో నిర్వహించుకోనున్నారు.






2 లో..

# మహానగరంలో మాయగాడు

- కబ్జాకోరుల కనుసైగల్లో కార్పొరేషన్ కార్యాలయం
- రాత్రికి రాత్రే మారిపోతున్న ఇంటి నెంబర్లు
- నోటీసులు సైతం ఇవ్వకుండానే యధేచ్ఛగా అక్రమాలు
- కబ్జా భూములకు అనుకూలంగా పుట్టుకొస్తున్న పత్రాలు
- సహకరించని అధికారులపై చినబాబు చిర్రుబుర్రులు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** కబ్జాలకు నిలయంగా మారిన వరంగల్ మహానగరంలో మరో మాయగాడు పుట్టుకొచ్చాడు. తన కనుసైగలతోనే కార్పొరేషన్ నడుస్తున్న క్రమంలో చక్రం తిప్పేస్తున్నాడు. తన చేతికి మట్టి అంటకుండా ఫైళ్ళను తారుమారు చేస్తూ కబ్జా భూములకు ఎంచక్కా యజమానై కూర్చుంటున్నాడు. తాను కబ్జా చేయబోయే స్థలంలో గతంలో ఇంటి నెంబర్లు వచ్చి ఉంటే రాత్రికి రాత్రే ఆ నెంబర్‌ను రద్దు చేయించి కొత్త నెంబర్లు సృష్టించడం ఈ మాయగాడికి వెన్నతో పెట్టిన విద్యలా మారింది. హైదరాబాద్‌లో ఉండే ఈ చినబాబు వరంగల్‌కు వచ్చాడంటే ఆరోజు ఏదో ఒక ఫైలు మారిపోతుందన్న రీతిలో స్థానికంగా చర్చ జరుగుతుండడం ఇక్కడ జరుగుతున్న అక్రమాలకు అద్దం పడుతోంది. వరంగల్ నగరంలోని సంతోషిమాత ఆలయం సమీపంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి గృహ నిర్మాణ నిమిత్తమై రెండేళ్ళ క్రితం 450 గజాల స్థలాన్ని కొనుగోలు చేసుకున్నాడు.

---

### వల్మీడి శ్రీసీతారామచంద్రస్వామి
## దేవాలయ పునః ప్రతిష్టాపనకు భారీ ఏర్పాట్లు




16లో..

సెప్టెంబరు 4న సీఎం కేసీఆర్, చిన్నజీయర్ స్వామి రాక

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

---

## ఎం.ఎల్.హెచ్.పి.ఎస్‌కి ఒక్కరోజు శిక్షణ



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త జిల్లాలో ఉన్న మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కి పాలియేటివ్ కేర్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి అంబరీష బుధవారం ప్రారంభించారు.

---

## ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచండి



16లో..

కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త- హన్మకొండ: ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం ల్యాండ్రోమార్ట్, సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల పురోగతి పనులను, జీడబ్ల్యూఎంసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**(మొదటి పేజీ తరువాయి..)**

**మార్కెట్‌లో రాఖీల సందడి..**

కష్ట సుఖాలలో తోడుండే అన్నదమ్ములతో పాటు నేస్తాలను సోదరులుగా భావిస్తూ ఆడపడుచులు రాఖీలు కట్టే వేళైంది. గురువారం రాఖీ పండుగ కావడంతో 3, 4 రోజుల ముందు నుంచే దూర ప్రాంతాలలో ఉండే సోదరుల ఇళ్లకు వెళ్లడానికి సిద్ధమైన ఆడపడుచులు రాఖీలు కొనుగోలు చేశారు. ఈసారి పండుగ కోసం విభిన్నమైన డిజైన్లలో రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. రాఖీల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడి నెలకొంది. ఈసారి మార్కెట్‌లో చిన్నారులకు స్పైడర్‌మ్యాన్, చోటా బీమ్, బెన్‌టెన్, డోరెమాన్, జెర్రీ హనుమాన్ వంటి వెరైటీ కారు ్టన్ల రాఖీలు, యువత కోసం ఫ్యాన్సీ స్టోన్స్ రాఖీలు లభిస్తునా ్న యి. జిల్లా కేంద్రంలో రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు వెలిశాయి. పశ్చిమబెంగాల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడలలో అమ్మకాలు సాగించారు. ఈసారి రుద్రాక్ష, స్టోన్ రాఖీలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పాంజ్‌తో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోక వచ్చాయి. పాతకాలంలో అతి పెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్‌లో రూ.50 నుండి రూ.100లు పెద్ద రాఖీలు వి క్రయిస్తున్నారు. చిన్న పిల్లల రాఖీలు రూ.10 నుంచి రూ.30వరకు స్టోన్ రాఖీలు రూ.25నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. ఒక గ్రాము వెండితో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి.

**వివిధ రాష్ట్రాలలో..**

తెలంగాణ, ఆంధ్రలో రాఖీగా పిలిస్తే మహారాష్ట్ర, గోవా, గుజరాత్‌లలో నార ్యల్‌పూర్ణిమ, ఒరిస్సాలో బ్రహ్మపూర్ణిమ, ఉత్తరాఖండ్‌లో జనోపున్య, మధ ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్‌లలో ఖజరీ పూర్ణిమగా పిలుస్తూ పండుగ జరుపుకుంటారు.

**జంధ్యాల పూర్ణిమ...**

శ్రావణ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమ (నూలు పౌర్ణమి)గా జరుపుకుంటారు. యజ్ఞోపవేతాన్ని శ్రావణ పూర్ణిమ రోజు మార్చుకుంటారు. సంవత్సరం మద్యలో మార్చుకోవలసిన అవసరం ఉన్నా శ్రావణ పూర్ణిమనాడు విధిగా నూతన ధారణ చేస్తారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములకువారి క్షేమాన్ని కోరుతూ రక్షగా రాఖీ కట్టి పండుగను జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. శ్రావణ పూర్ణిమరోజు రక్ష కట్టేవారు కోరిన వరాలు పొందే పవిత్ర దినంగా జరుపుకుంటారు. ఇదే సందర్భంలో ఉపనయం అయిన బ్రాహ్మణ, వైశ్య, పద్మశాలీ ఇతర కులాలవారు యజ్ఞోపవీతాలను మార్చుకుంటారు.

## మహానగరంలో మాయగాడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకోవడంతో పాటు చిన్న ఇంటిని నిర్మించుకొని వరంగల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఇంటి నెంబర్ కూడా పొందాడు. అయితే సర్వే నెంబర్ మార్చి అదే స్థలాన్ని తాము కొనుగోలు చేసినట్లుగా గతంలో తప్పుడు పత్రాలు సృష్టించిన సదరు కబ్జాదారుడికి కార్పొరేషన్ అండదండలు కూడా ఉండటంతో ఎటువంటి నోటీసులు లేకుండా ఆ ఇంటి నెంబర్‌ను రద్దు చేయించి తన పేరుపై మరో నెంబర్ సృష్టించుకున్నాడు. ఇది కేవలం మచ్చుకు మాత్రమే. ఇటువంటి అక్రమాలు ఈ చినబాబు ఖాతాలో చాలానే ఉన్నట్లు ఆరోపణలున్నాయి. తనవారే కార్పొరేషన్‌లో కీలక బాధ్యతల్లో ఉండటంతో ఈ మాయగాడు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఇప్పటి వరకు ఎంతో విలువైన ఎనిమిది స్థలాల్లో ఇలాగే కొత్త ఇంటి నెంబర్లు సృష్టించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో ఇంటి పన్నులు చెల్లించిన రశీదులు సైతం పట్టుకొని బాధితులు కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్న విమర్శలున్నాయి. ఇప్పటి వరకు కబ్జాలకే పరిమితమైన ఓరుగల్లు తాజాగా ఇంటి నెంబర్లు మార్చే వరకు వెళ్లడంతో సామాన్యుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.వరంగల్ సిపి ఏ.వి రంగనాథ్ బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే కబ్జాకోరులను కటకటాల వెనక్కు పంపించేలా కఠిన చర్యలు తీసుకోవడంతో ఇప్పుడిప్పుడే కాస్త కబ్జాకోరులు త ఓమ ముడుస్తూ వస్తున్నారు. కబ్జా ఆరోపణలపై ఇద్దరు కార్పొరేటర్లపై కూడా కేసులు నమోదు కావడంతో కబ్జాలకు తెరపడినట్లేనని అందరూ భావిస్తున్న తరుణంలో తాజాగా ఇంటి నెంబర్ల రద్దు వ్యవహారం వెలుగుచూడటం కలకలం సృష్టిస్తోంది.కాగా నేడో రేపో బాధితులంతా వరంగల్ సిపికి ఫిర్యాదు చేయడానికి సమాయత్తమవుతున్న తరుణంలో కార్పొరేషన్ అడ్డాగా ఇంటి నెంబర్ల విషయంలో అక్రమాలకు పాల్పడిన ఇంటి దొంగలకు ఉచ్చుబిగుసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి ఇంటి నెంబర్ల రద్దులో సహకరించిన చిరుద్యోగులపై చర్యల మాట ఎలా ఉన్నా ప్రజాప్రతినిధుల పాత్రను, వారి కుటుంబ సభ్యుల పాత్రపై ప్రధానంగా విచారణ జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలి

**- నత్తనడకన జరిగితే చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**





**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలని, నత్తనడకన జరిగితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, హరితహారం, సమీకృత మార్కెట్లు నిరానమణం, వైకుంఠ ధామాలు, టీఎస్‌బీపాస్, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పట్టణ ప్రగతి, సీఎం హామీలు, స్వేచ్ఛసర్వేక్షన్ అర్బన్, ఇంటి పన్నులు వసూళ్ల తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ మున్సిపాలిటీలోని వార్డులను మోడల్‌గా వార్డులుగా తీర్చిదిద్దేందుకు 2 వార్డులను ఎంపిక చేయాలని, మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమలు వ్యాపినత చెందకుండా బ్లీచింగ్ వేయాలని చెప్పారు. దోమలు వ్యాప్తి చెందకుండా నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డీఆర్‌సీసీ కేంద్రాల్లో పొడి వ్యర్థాలు విక్రయాలు చేపట్టాలని అన్నారు. స్వచ్ఛ వాహనాలు నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులకు గురైన వాహనాలకు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని చెప్పారు. హరితహారంలో నిర్దేశించిన మేర మొక్కలు నాటాలని అన్నారు. నాటిన ప్రతీ మొక్క సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. వారం రోజుల్లో హరితహారంలో కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. మున్సిపాలిటీల్లోని 103 వార్డుల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఇప్పటి వరకు 91 పూర్తి చేసి 1,58,092 మొక్కలు నాటినట్లు చెప్పారు. 103 ప్రాంతాల్లో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏరత్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 ప్రాంతాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, మిగిలిన 36 ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమీకృత నాన్‌వెజ్ బ్లాకులు సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారులు అర్జున్, పురంధర్, ఆలీం, మున్సిపల్ కమీషనర్లు రఘు, స్వామి, కుమారస్వామి, ఉమామహేశ్వరరావు, ప్రజారోగ్య, ఈఈ రంజిత్, డీఈ శ్రీనివాస్, డీఈలు, ఏఈలు, టీపీవోలు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో డీపీవో ఆకస్మిక తనిఖీ



**చుంచుపల్లి, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్, త్రీ ఇంక్లైన్ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశాంతినగర్ పంచాయతీని సందర్శించి జరుగుతున్న అన్ని పారిశుధ్య పనులు తనిఖీ చేశారు. కాలువలు పూడిక తీయుట, ఖాళీ ఏరియాలలో పిచ్చి మొక్కలు క్లియర్ చేయడం, ఆయిల్ బాల్స్ వదులుట ఫాగింగ్ జరుగుతుందా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం త్రీ ఇంక్లైన్ పంచాయతీని సందర్శించి రోజువారీ శానిటేషన్ పనులను పరిశీలించారు. డంపింగ్ షెడ్లను పరిశీలించి సీక్రిగేషన్ పనులు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యద ర్శులు మదార్ బాషా, రఘు, ప్రశాంతినగర్ సర్పంచ్ పద్మ ఉన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- మణుగూరు మండలంలో రూ.6.67 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**


రాష్ట్ర సమగ్రఅభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం పగిడేరు పంచాయతీలో విస్తృతంగా పర్యటించి రూ.6.67కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, అన్నివర్గాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ పార్టీలకు అతీతంగా అన్నివర్గాలవారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ ఆశీర్వదించి, అండగా ఉండాలన్నారు. తొలుత పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ నుంచి కొడిశలకుంట వరకు రూ.2కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత సాంబాయిగూడెం నుంచి పగిడేరు వరకు రూ.4.57కోట్ల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అక్కడే రూ.10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రోత్సాహక పురస్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4లో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్న గజ్జల రాజు కుమారుడు గజ్జల కిరణ్‌కుమార్ ఐఐటీ బనారస్ హిందూ యూనివర్సిటీ వారనాసి నందు 3వ సంవత్సరం బీటెక్ చవుదుతున్నందుకు గాను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ.1లక్ష ప్రోత్సాహక పురస్కారం బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు ఎస్కే.అబ్దుల్‌రవూఫ్ పాల్గొన్నారు.



## గ్యాస్ ధర తగ్గింపు 'మోదీ' రక్షాబంధన్ కానుక

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త**

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడీ మహిళలకు వంట గ్యాస్ ధర రూ.200 తగ్గింపు చేశారని బిజెపికి చెందిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. పరకాల బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మోడి గ్యాస్ ధర తగ్గించి మహిళల్లో సంతోషం చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ప్రజలకు ఏ మాత్రం సంక్షేమ పథకాలు చేపట్టడం లేదన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించలేదని ఆరోపించారు. ఫసల్ బీమా అమలు చేస్తే రైతులకు భారీగా నష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. ఫసల్ బీమా అమలు చేస్తే రైతులకు భారీగా నష్టపరిహారం అందేదని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ ధర రూ. 200 తగ్గించారని తెలిపారు. ఎన్నికల సమయంలో రకరకాల స్కీములు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్న కేసిఆర్‌ను అధికారంలోకి రాకుండా చేయాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం కింద కొన్ని రకాల వైద్యమే అందిస్తున్నారని తెలిపారు. మోడి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రవేశపెడితే రూ.ఐదు లక్షల ఆరోగ్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, పరకాల పట్టణ ఇంచార్జి మేకల రాజవీరు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, పరకాల రూరల్ అధ్యక్షులు పుట్టా రవీందర్, నడికూడ మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, నడికుడ మండల ప్రధాన కార్యదర్శి దండు సురేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు సదానందం, సంఘ పురుషోత్తం, ఆకుల రాంబాబు, దండు సురేష్, దంచనాల సత్యనారాయణ, కాసగాని రాజ్‌కుమార్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు కొలనుపాక రేవంత్ సిద్ధు, శ్రవణ్‌కుమార్, పైడాచారి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## భార్యను హత్యచేసిన భర్త

**- పరారీలో హంతకుడు**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

భార్యను హత్యచేసిన సంఘటన మండలంలోని రంగరాయగూడెం గ్రామశివారులోగల కాశీంనగర్‌లో బుధవారం వెలుగులోకి వచ్చింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రంగరాయి గూడెం శివారు కాశీంనగర్‌కు చెందిన షేక్ ఖాసీం కుమార్తె సయ్యద్ హజరత్ బి(28)ను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికిచెందిన అమీర్‌తో పన్నెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వారు ఇద్దరు కాశీంనగర్‌లోనే సహజీవనం చేస్తున్నారని తెలిపారు. వారి వైవాహిక జీవితంలో వారికి ఇద్దరు కుమారులు ఉన్నారని, వివాహం జరిగినప్పటి నుంచి అమీర్ తన భార్య హజరత్ బిన్‌ను తాగడానికి డబ్బులు ఇవ్వమని వేధించేవాడని, ఆమె కూలి పనిచేసి సంపాదించిన డబ్బులను బలవంతంగా తీసుకుని తాగడానికి ఖర్చు చేసేవాడని, ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి అమీర్ తన భార్య హజరత్ బిని డబ్బులు ఇవ్వమని గొడవ చేయగా తాను ఇవ్వనని చెప్పగా కర్రతో ఆమె కాళ్లపై కొట్టి ఆ తరువాత ఆమె ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి మెడకు చీరతో చుట్టి భిగించి హత్యచేసి పారిపోయాడని తెలిపారు. మృతురాలు తండ్రి షేక్ ఖాసీం ఫిర్యాదు మేరకు నిందితుడు అమీర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలో అతనిని పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం కన్నాయిగూడెం మండలం అత్యంత వెనుకబడిన మండలంలో మండల స్థాయి అధికారులందరితో నీతి ఆయోగ్‌లో భాగంగా మండలంలో నిధులు కేటాయింపుప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రతి గ్రామం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందరికీ అందేలా జిల్లా సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖలకు చెందిన అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ఆయా శాఖల సిబ్బంది వినూత్నంగా గ్రామ ప్రజలందరి అభివృద్ధికై పనిచేయాలని సూచించారు. అలాగే ప్రణాళికలను తక్షణమే సమర్పించాలని తద్వారా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయవచ్చునని ఆదేశించారు. అలాగే గ్రామంలోని మహిళల్లో, బాలికలలో రక్త హీనత లేకుండా, చర్యలు చేపట్టాలని అన్నారు. యువతి యువకులందరూ ఏదైనా వృత్తి రంగాలలో శిక్షణ పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఒక మోడల్ అంగన్వాడి సెంటర్ వృత్తి శిక్షణ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ముప్పనపల్లి గ్రామంలోని పిఎస్ 28ను జిల్లా కలెక్టర్ సందర్శించి ఓటర్ నమోదు జాబితా గురించి వివరాలను అడిగితెలుసుకున్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగం సమ్మక్క మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ స్వీప్ నోడల్ అధికారి ఈపి ప్రేమలత, జిల్లా పంచాయితీ అధికారి వెంకయ్య తహసిల్దార్ సలీం, ఎంపీడీవో పని చంద్ర, ఆర్ గణేష్ ఎంపీఓ రామకృష్ణ ఈజీఎస్ ఏపీఓ అంకుష్ ఎంపీటీసీలు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## తునికాకు బోనస్ డబ్బులు కష్టపడి కష్టపడిన వారికి రాలేదు

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు**

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**



కష్టపడిన వారికి తునికాకు బోనస్ డబ్బులు రాలేదని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని గ్రామాలలో తునికాకు సేకరణ చేసిన వ్యక్తులకు తునికాకు బోనస్ డబ్బులు అటవీశాఖ అధికారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా కష్ట పడని వ్యక్తులకు ఎలా వస్తాయని, కష్టపడిన వ్యక్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పని చేసిన వ్యక్తులకు డబ్బులు చెందకుండా కల్లదారులు కుటుంబీలకు, వారి బంధువులకు, ఫారెస్ట్ శాఖలో పని చేస్తున్న వారి బంధువులకు, స్నేహితులకు వారి అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని ఒక్కొక్కరి పేరు మీద డబ్బులు రూ.20వేల నుండి రూ.90 వేలు, లక్షలకు పైగా వారి అకౌంట్లలో పడినాయని, వారి వద్ద నుండి ఫారెస్ట్ అధికారులు, కల్లేదారులు వారి పేరు మీద ఉన్న డబ్బులను డ్రా చేసుకొని తీసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వదిలి నిజమైన తునికాకు సేకరణ బోనస్ అర్హులకు బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కష్టపడిన వాళ్లకు డబ్బులు జమ కాక పనులు అన్ని వదులుకొని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని వాళ్ల అందరికి వారి అకౌంట్‌లలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## తెలంగాణలో నిరంకుశ పాలన

**ఉద్యోగాల భర్తీ కోరితే లాఠీ చార్జీలా?**

**కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘు**



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, మెగా డీఎస్సీ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆందోళన చేస్తున్నావారిపై పోలీసులు లాఠీ చార్జీలు చేయడం అమానుషమని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘు అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది బలిదానాలు, త్యాగాలతో పోరాడి తెలంగాణ తె చ్చుకుంటే తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, శాసన సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 13086 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టాలని డీఎస్సీ అభ్యర్థులు నిరసన చేపడితే వారిపై లాఠీ చార్జీ చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ముఖ్యమంత్రి మాత్రం 13086 అసెంబ్లీలో ప్రకటించారని ఇప్పుడు కేవలం 5089 పోస్టులు మాత్రమే ప్రకటించడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్స వడ్ల వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి**



**రాయపర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపురం పెరికేడు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హనుమకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కూరపాటి ముత్తయ్య, మేడి వెంకన్న, గాదె కుమారస్వామి, గాదె వెంకటయ్య, గాదె యాకయ్య, కూరపాటి మధు, మేడి రవి, గాదె సుగుణమ్మ, కూరపాటి సంజీవ, కూరపాటి ఉప్పలమ్మా, గన్నారం మహేందర్, గాదె వెంకన్న, చెన్నాబాల్లి పార్వతి, కూరపాటి ఐలయ్య, ముత్తమ్మ, దేవరాజ్, చల్ల కొమురయ్య, నిమ్మల, కుమార్ బొమ్మెర యాదగిరి, కొంక కుమార్, పట్ల శివ, దేవరాజ్, తోటకూర రామకృష్ణ తదితరులు పార్టీలో చేరారు. పార్టీలో వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జి గుగులోతు జాజునాయక్, స్థానిక సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు, పెరికెడ్ ఎంపిటిసి బండి అనూషరాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు తెరల యాకయ్య, బొమ్మెర వీరస్వామి, మంగిశెట్టి రాజు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**-బీజేపీ మండల అధ్యక్షులు పోసయ్య హీరసింగ్**

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం 13,086 పోస్టులను భర్తీ చేయాలని, లేని యెడల రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షులు పోసయ్య హీరసింగ్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలోని బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, కానీ వాస్తవంగా రాష్ట్రంలో నీళ్లు ఆంధ్రుల పాలైనాయి, నిధులు మెగా కృష్ణారెడ్డి పాలై నాయి, నియమకలేమో కేసీఆర్ కుటుంబానికి దక్కాయని దుయ్యబట్టారు. ఇందుకేనా మనం పోరాడింది అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంధం నవీన్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పర్వదిన సంబరాలు

-రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ములుగుజిల్లా కేంద్రంలో రాఖీ పర్వదినం సందర్భంగా గోవిందరావుపేట మండల నాయకులకు ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క బుధవారం రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ప్రచార



కార్యదర్శి రావి నాగార్జున, యూత్ నాయకులు కోరం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ తప్పనిసరి

**- మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి**



**పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త**

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి అన్నారు. బుధవారం పరకాల పురపాలక సంఘంలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న పోలుసాని సంపత్‌రావు ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు సంపత్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని అన్నారు. ఉద్యోగి ఎటువంటి సేవలు అందించారనేది కొలమానమన్నారు. సంపత్‌రావు క్రమశిక్షణ, నిబద్దత, అంకిత భావంతో సేవలందించారని కొనియాడారు. ఎంతో నిబద్దతతో పనిచేసిన సంపత్‌రావు ఎంతో మందికి ఆదర్శమన్నారు. ఆరోగ్య విరమణ అనంతరం ఆయన శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని, ఆనందంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి, బిల్ కలెక్టర్లు, ఐలయ్య, తిరుపతి, సరోత్తంరెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

**తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్**

**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయుల బదిలీలపై హైకోర్టు స్టే ఎత్తివేసినందున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిఎం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, కట్ ఆఫ్ డేట్ ఇదే తేదీని తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఐదుగురు డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలలో ఐదుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో మంచిర్యాల పభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి ఒకరు, జనగామ ఏబీవీ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, వరంగల్ ఏఎస్ఎం కాలేజీ ఒకరిని డిబార్ చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

## పేద వర్గాలకు అండగా సిఎంఆర్ఎఫ్

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి**



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

నిరుపేదలకు అండగా ఉండేందుకే సిఎం సహాయ నిధి పథకం ఉపయోగపడుతుందని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ సీనియర్ నాయకులు సాదం గట్టయ్యకు ఆయన స్వగృహంలో సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్‌తో కలిసి అందజేశారు. సిఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని, సాదం గట్టయ్య ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ద్వారా సిఎం సహాయ నిధికి సిఫారసు చేయగా మంజూరైన రూ. 40 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శనిగరపు రమ రమేష్, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు గౌడ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సామల వినోద్, నాయకులు నరసింహస్వామి, జి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 నాణెం చెల్లదాయే... మరి రూ.100 నాణెం మాటేమిటి?

**ఇప్పటికే నాణెంలతో జనాల గోస!**

**పరకాల– ప్రభాతవార్త:**

పరకాల ప్రాంతంలో రూ.10 నాణెం తీసుకువెళ్లే చెల్లదని అంటున్నారు. రూ.5 నాణెం మాత్రం ప్రస్తుతం చలామణిలో ఉంది. అలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణెం విడుదల చేసింది. ఇప్పటికే రూ. 10.20 నాణెంలు జనం వినియోగానికి దూరమవుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ ముఖచిత్రంతో విడుదల చేసిన నాణెం చలామణిలో మనుగడ సాగిస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే రూ. 100 నోటు అయితే కాగితం మడత పెట్టుకోవచ్చని పలువురు అంటున్నారు. రూ. 5, రూ. 10, రూ. 20 నాణెంలు జేబులోంచి జారిపోతున్నాయని పలువురు చెబుతున్నారు. ఈ నాణెంల కంటే నోట్లనే ముద్రించాలని జనం కోరుతున్నారు. కూరగాయల వద్దకు వెళ్తే వారు ఆ నాణెంలను తీసుకోవడం లేదని, చివరికి బ్యాంకులకు పోతే మార్పిడి చేయడానికి రూ. వెయ్యి తీసుకురావాలని అంటున్నారు. జనం వాపోతున్నారు. ఈ నాణెం కంటే నోట్లనయమని ప్రభుత్వం గుర్తించాలని, నోట్ల మీద ఎవరికి ఫోటోనైనా వేయవచ్చని అంటున్నారు. అలాగే కొందరు అంబేద్కర్ ఫోటోను కూడా కరెన్సీపై ముద్రించాలని డిమాండ్ చేస్తున్నారు. కదా!



## మంత్రులను కలిసిన బిఆర్ఎస్



**ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు**

ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన కాకులమర్రి లక్ష్మణ్ రావు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావును, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలను హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ పిలుపు మేరకు పనిచేయాలని వారు సూచించారు. ములుగు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు తెలిపారు. ఆయన వెంట జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు తదితరులు ఉన్నారు.

## మృతిరాలి కుటుంబానికి జడ్పిటిసి ఆర్థిక సహాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండల కేంద్రంలోని పదోవ వార్డులో బుధవారం ఇల్లందుల (65) వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పిటిసి తుమ్మల హరిబాబు సందర్శించి నివాళులర్పించారు. వెంకమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, మండల ప్రచార కార్యదర్శి జాలపర్తి రామారావు మొనగాల వెంకన్న, ఎండి ఫక్రుద్దీన్, తుమ్మల శివ, గూడ వంశి, జన్ను కరుణాకర్, మునగాల కరుణాకర్, పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో రక్షాబంధాన్ కార్యక్రమం

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**

కన్నాయిగూడెం ముప్పనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీని చేతులకు కట్టించుకుని అన్న చెల్లెల అనుబంధానికి ప్రత్యేకత చాటుకున్నారు. నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష అని మనం అందరం దేశానికి రక్షకులుగా ఉండాలని రక్షా బంధన్ కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే ఆశ్రమ పాఠశాల కన్నాయిగూడెం బాలుర హాస్టల్ ఏటూరు, సింగారం, చింత గూడెం, ఇప్పలగూడెం, రొయ్యూరు గ్రామంలో రక్షా బంధన్ కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ప్రఖండ ప్రముఖ్, చౌలం సాయిబాబు, పాఠశాల సిబ్బంది ప. రవి, నరేష్, కే బాలరాజు, ఎల్ రమేష్, కే పద్మ, వి. మాధురి పాల్గొన్నారు.

# దళితబంధు తేదిని పొడగించాలి

**-హనుమకొండలో డీహెచ్‌పిఎస్ ఆందోళన**




**ప్రభాతవార్త- హన్మకొండ:**
దళితబంధు తేదిని పొడిగించాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ కాళోజి జంక్షన్‌లో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఈ దళితబంధు, గడువు తేదిని తొలగించాలని, ఇందులో అధికార పార్టీ ఎమ్మెల్యేలు గాని, ఎంపిలు గాని ఎలాంటి రాజకీయ అధికార పార్టీ జోక్యం లేకుండా పారదర్శకంగా కలెక్టర్ ఆధ్వర్యంలో దళితులందరికి దళితబంధు ఇవ్వాలన్నారు. ఈ దళిత బందును నిరంతరం కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దళితబంధు పథకానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి తక్షణమే రేషన్ కార్డ్సు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కొట్టెపాక రవి, విజయ, రత్నం, చంచు ప్రభాకర్, సమ్మన్న, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థుల భారీర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులపట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి విడనాడి తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోతే తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వ పాలన భూస్థాపితం చేస్తామని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కేయూలోని లైబ్రరీ నుంచి సెకండ్ గేట్ వరకు డీఎస్సీ అభ్యర్థులు భారీ ర్యాలీ నిర్వహించి కేయూ సెకండ్ గేట్ ముందు ఆందోళన నిర్వహించి కరీంనగర్ ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఆరురోజుల క్రితం 5089పోస్టులతో వేసిన డీఎస్సీ నోటిఫికేషనన రద్దుచేసి గత అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన 13,089 పోస్టుల తోపాటు ఉపాధ్యాయుల సర్దుబాటు అనంతరం మిగిలిన 9వేల ఉపాధ్యాయ పోస్టులను కలిపి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు వరంగల్ జిల్లా కార్యదర్శి అలువాల నరేష్,కేయూ నాయకులు రమేష్, అభిరామ్, కచ్చరు, వేణు, శ్రీనివాస్,అజయ్, సేవియా, గోపాల్, రాకేష్; సంగీత, రజియాసుల్తానా, మౌనిక, రవళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరిధిలో ఉన్న ఇసుకను తీస్తే చట్టపరమైన చర్యలు



**పర్వతగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
పభుత్వ పరిధిలో ఉన్న ఇసుకను తీస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రోలకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి బర్ల చిరంజీవి అన్నారు.రోలకల్ గ్రామపంచాయతీ పరిధికి సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా డంపింగ్ యార్డ్,స్మశాన వాటిక మొన్న కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా నేలమట్టం కావడం జరిగింది.ఇది అధికారుల అందరి దృష్టిలో ఉన్నది.ఈ నేలమట్టం కావడానికి కారణం దాని హద్దుల్లో ఇసుక తీయడమే అని ప్రజలందరి దృష్టిలో ఉంది.కావున ప్రభుత్వ పరిధిలో ఉన్న ఆ చుట్టూపక్కల ఎక్కడ ఇసుక తీసినా కూడా చట్టపపరమైన చర్యలు తీసుకుంటామని రోలకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి బర్ల చిరంజీవి కొంతమంది ట్రాక్టర్ యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది.కావున దీనిని అందరు దృష్టిలో పెట్టుకొని ఎవరు కూడా ఇసుక తీసే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

## అనుచిత వాఖ్యలపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు

**పర్వతగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త**
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ సభలో కాంగ్రెస్ వాల్లు కనిపిస్తే గన్నులతో పేల్చేస్తామని చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ ఆధ్వర్యంలో పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై పర్వగిరి ఎస్ఐ వీరభద్రరావుకి కంప్లేంట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ప్రభాకర్, కుమార్, అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సన్మానించిన మంత్రి ఎర్రబెల్లి



**ప్రభాతవార్త- హన్మకొండ:**
మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని బుధవారం సెక్రటేరియట్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. ఈ సందర్భంగా దయాకర్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డిని, వారి సతీమణి వికారాబాద్, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పట్నం సునితలకు శాలువాతో సత్కరించారు.

## ఏఎన్ఎంలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**- లేనిపక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం**




**ప్రభాతవార్త- హన్మకొండ:**
సెకండ్ ఏఎన్ఎంలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని ఏఐటియూసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. సెకండ్ ఏఎన్ఎంల నిరవదిక సమ్మె బుధవారం 15వ రోజుకు చేరుకోగా ఏకశిలా పార్కు వద్ద ఏఎన్ఎంల దీక్షలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, సెకండ్ ఏఎన్ఎంలకు ఇచ్చిన షోకాస్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రగతి భవన్‌ని ముట్టడిస్తామని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ వరంగల్ జిల్లా అద్యక్ష కార్యదర్శులు సుజాత, రజిత, జిల్లా నాయకులు, సాలమ్మ, సుజాత, దేవయాని, కరుణ, రాణి, సునీతతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## సోదరభావం సోదరి ఎడల ప్రేమను పంచే పండుగ రక్షాబంధన్




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
సోదరభావం సోదరి ఎడల ప్రేమను పంచే పండుగ రక్షాబంధన్ అని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ అన్నారు. విశ్వ విద్యాలయ కమిటీ హాల్‌లో బోధనేతర మహిళా ఉద్యోగులు నిర్వహించిన ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా ఉద్యోగినుల సౌకర్యాలు పెంచడంలో ముందుంటామని, మహిళలు అన్ని విభాగాల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నారని, మహిళా ఉద్యోగినుల సంఖ్య మును పటి కంటే చాలా పెరిగిందన్నారు. మహిళా ఉద్యోగినులకోసం సరిపడా వాష్‌రూమ్‌లు నిర్మిస్తామన్నారు. అనంతరం మహిళా ఉద్యోగినులు ఆచార్య రమేష్‌కు రాఖీ కట్టారు. అదేవిధంగా రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావు, సహాయ రిజిస్ట్రార్‌లు పెండ్లి అశోక్‌బాబు, మహ్మద్ హబీబుద్దీన్‌కు కూడా రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పలువురు బోధనేతర మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## బయోటెక్నాలజీ విభాగాధిపతిగా డాక్టర్ టి.శాస్త్రీ



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
కేయూ బయెటెక్నాలజీ విభాగ నూతన విభాగాధిపతిగా డాక్టర్ టి.శాస్త్రీని నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ శాస్త్రీ ఈ పదవిలో తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు ఉంటారన్నారు. డాక్టర్ శాస్త్రీ ప్రస్తుత విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని, పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు డాక్టర్ టి.శాస్త్రీని అభినందించారు.

## నేడు కేయూకు సెలవు..

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాలలు, విభాగాలు, కార్యాలయాలకు రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని సెలవు ప్రకటిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు సర్క్యులర్ విడుదల చేశారు. న్యాక్ పనుల దృష్ట్యా గత మే నెలలో 13, 14, 21 తేదీలలోని పబ్లిక్ హాలిడేస్ లో పనిదినాలుగా ప్రకటించిన దృష్ట్యా ఆ పనిదినాల్లోని ఒకరోజుకు బదులుగా ఈ సెలవు ప్రకటిస్తున్నట్లు, షెడ్యూల్ పరీక్షలు ఏవైనా ఉంటే యధావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

## సత్వరంగా పించన్లు అందించాలి



**పర్వతగిరి,ఆగస్టు 30, ప్రభాతవార్త**
పర్వతగిరి మండల కేంద్రంలోని, ఇండియా పోస్ట్ ఆఫీస్ ఉప తపాల కార్యాలయం వద్ద ఆసర పింఛన్ల ప్రక్రియ ఆలస్యం అవుతుందని గ్రామ ప్రజలు సర్పంచ్‌కి తెలిపారు. వారి ఆదేశాల మేరకు వెంటనే స్పందించి పోస్ట్ ఆఫీస్ సిబ్బందితో మాట్లాడి బయోమెట్రిక్ పరికరాలను పెంచాలని ప్రజల సమస్యను తొందరగా పరిష్కారం చేయాలని ఆదేశాలిచ్చిన సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగుకుమార్‌గౌడ్‌తో పాటు ఇజ్జగిరి సాంబరాజు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్‌లు ఉన్నారు.

# ఎఫ్ఆర్ ఓ రమేష్‌కు బదిలీ వీడ్కోలు సన్మానం

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఎఫ్ఆర్ఓ రమేష్‌కు బదిలీ వీడ్కోలు సన్మానం చేశారు. నర్సంపేట ఎఫ్ఆర్ఓగా పని చేసి బదిలీ పై వెళ్తున్న బల్లిడి రమేష్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సాధారణమే అయినా, రమేష్ ప్రజలతో మమేకమై, క్రింది స్థాయి ఉద్యోగులను కలుపుకు పోయి ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించి, ప్రజల మెప్పు పొందడం చాలా గొప్ప విషయమని అన్నారు. పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఖాలా అడవిని సంరక్షిస్తూ, పర్యావరణాన్ని పెంపొందిస్తూ, పాకాల



అడవి ప్రాంతంలో కొన్ని వేల మొక్కలు నాటించడం, పర్యావరణం పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, వీటిపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం చాలా అద్భుతమని వారిని కొనియాడారు. ఎఫ్ఆర్ఓ రమేష్ మాట్లాడుతూ ఉద్యోగంలో భాగంగా నా బాధ్యతను సక్రమంగా నిర్వహించాను. ఇక్కడి ప్రజల అభిమానాన్ని పొందడం నేను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఎఫ్ఆర్ఓ రవికిరణ్, వరంగల్ ఎఫ్ఆర్ఓ సదానందం, వరంగల్ ఫారెస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్, మిషన్ భగీరథ డిఈ ప్రవీణ్, వన ప్రేమి గొక రామస్వామి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం కార్యదర్శి సుదర్శన్ గౌడ్, డాక్టర్లు మోహన్ రావు, జయుడు, మెడతాటి కృష్ణారావు, సమ్మెట సురేష్, గిరిగాని శ్రీనివాస్, కాసుల రవికుమార్, బెజ్జంకి ప్రభాకర్, మైన వసంత, కోట దేవిడ్, వెంకట స్వామి, ఎర్రబోయిన రాజశేఖర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఉద్యోగులు, జల విజ్ఞాన కేంద్రం నాయకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంధ సంస్థ బాధ్యులు, ప్రజాసంఘాలు, సామిల్లర్స్ పాల్గొని శాలువాలతో, పూల దండలతో, మేమొంటోలతో ఘనంగా సత్కరించారు.

# మాధన్నపేటలో గడప గడపకు కాంగ్రెస్ పథకాల ప్రచారం



నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

మాధన్నపేటలో గడప గడపకు కాంగ్రెస్ పథకాల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేశారు. దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మన్ నాయక్ నేతృత్వంలో గడప గడపకు కాంగ్రెస్ పథకాలు మాధన్నపేట గ్రామములో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, ప్రజలు ఆనందంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంతోనే జరుగుతుంది అని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు బొబ్బల రమణారెడ్డి, కత్తి కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కమూడి అశోక్, మండల యూత్ జనరల్ సెక్రెటరీ బొంత రంజిత్, సెక్రెటరీ శివ గణేష్, మాదన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు దండు రవి, ఉపాధ్యక్షులు మారపాక భిక్షపతి, ప్రధాన కార్యదర్శి కుసుమ దుర్గారావు, దూడల స్వామ్రాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూడల సతీష్, గురజాల గుంటుపల్లి యూత్ అధ్యక్షులు శరత్, గ్రామ నాయకులు కొందం వీరేంద్ర స్వామి, దూడల సారయ్య, వక్కల శ్రీను, బొల్లినేని సుదర్శన్, ఆకుతోట వెంకటేశ్వర, ములుగూరి ఐలయ్య, ఆకుతోట బక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసి ప్రయాణికులకు బహుమతులు

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాఖీ పండుగ సందర్భంగా టిఎస్ఆర్టీసీ ఈ నెల 30.31 తేదీలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళ ప్రయాణికులలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు స్థానిక డిపో డిఎం ప్రసన్న లక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. మహిళ ప్రయాణికులు తమ టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి నర్సంపేట గిర్నిబాయి, వరంగల్ బస్టాండులు ముఖ్య కూడాల వద్ద ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాలని సూచించారు. అలాగే వేసిన టికెట్లను రివిజనల్ పరిధిలో లక్కీడ్రా తీసి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి ఐదు లక్షల 50వేల విలువ గల బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 30, ప్రభాతవార్త

రైతన్నలు పశువుల్లో తలెత్తే అనారోగ్య సమస్యలను నివారించి ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పశువైద్యధాకారి డా. బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పశువైద్యాధికారి ఆధ్వర్యంలో పలు రకాల పశువులను పరిశీలించి పశువులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు, తదితర వ్యాధులు రాకుండా సంరక్షించుకోవాలని ఏ అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే పశువైద్యాధికారులను, సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులను వినియోగించుకోవాలి

– నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్



నెక్కొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల పరిరక్షణ దినంలో భాగంగా స్థాని సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్ విచ్చేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల కోసం కల్పించిన హక్కులను చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలని కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఈ వర్గాల ప్రజలు ఉన్నత విద్యను అభ్యాసించి ఉన్నత ఉద్యోగాలను సాధించాలని కోరారు. ఎస్ఐ జానిపాషా, ఏపిఎం శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాసంతి, ఎంపివో పర్విన్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి సదానందం, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వద్దూరి కుమారస్వామి, వార్డు సభ్యులు పొలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి తాటికా యల యాకయ్య, మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, సీపీఎం మండల బాధ్యులు వెంకన్న, రవి పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతులపై జాప్యం తగదు

చెన్నారావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వం జాప్యం చేయడం తగదని సిపిఎం మండల బాధ్యులు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తు నిరాశకు గురవుతున్నారన్నారు. గతంలో హడావుడి చేసిన ప్రభుత్వం నేడు పట్టించుకోవడం లేదన్నారు.




## ఎమ్మెల్యేకు రాఖీ కట్టి రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మకుమారి సంస్థ బృందం



నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలను బ్రహ్మకుమారి సంస్థ బృందం తెలియజేశారు. ఆగస్టు 31 రక్షా బంధన్ పండుగను పురస్కరించుకొని బుధవారం నర్సంపేట బ్రహ్మకుమారీస్ సంస్థ బృందం వారు గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు, అనురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ రక్ష బంధన్ అన్నారు. ఈ పండుగ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు



చెన్నారావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండలంలోని బోడమాణిక్య తండా గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయ కులు, కార్యకర్తలు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బోడ ఆనందు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఎర్ర ఏలియా, ఎర్ర సాగర్, జన్ను గిరిబాబు, జన్ను రాములు, జన్ను శోభన్‌తో పాటు మరికొంత మంది పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యే తాము పార్టీలో చేరుతున్నామని వారు పేర్కొన్నారు. కాగా కొత్త పాత అనే తేడా లేకుండా కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

త0501 రైటప్: మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఉచిత పశుగర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం

నెక్కొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మహబూబ్‌పాషా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో అలంకానిపేట పశువైద్యాధికారి డా. మాధవి, నాగారం, జేవీవో ఎండి. పాషా, వీఏ జంపయ్య, పాల్గొని 38 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్, కే. రఘువీర్, గోపాలమిత్రలు, ఎన్. భిక్షపతి, ఆర్ రాజు, ఎస్. రామరాజు, పశుమిత్ర ఎస్. అనిత, పాల్గొని ఉచితముగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆపదలో అపర దానకర్ణుడు

**- సరైన సమయంలో సరైన నిర్ణయం - లక్ష్మణ్ బాబుకు జిల్లా అధ్యక్షపదవితో - బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకుల్లో జోష్ - ఏజెన్సీతో పాటు జిల్లాలో ఎంతో మంది పేదలను- వైద్యానికి, విద్యకు ఆదుకున్న మానవతా మూర్తి- లక్ష్మణ్ బాబుకు జిల్లా పదవితో నాగజ్యోతి గెలుపు ఖాయం- అంటున్న బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు**



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ములుగు జిల్లా అధ్యక్ష పదవి విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ములుగు జిల్లా అధ్యక్ష పదవి విషయంలో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆచితూచి అడుగువేసి చివరికి అధ్యక్ష పదవిని కట్టబెట్టడంతో సస్పెన్స్ వీడింది. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాకులమర్రి లక్ష్మణ్ బాబుకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధిష్టానం అన్ని రకాలుగా సరైన వ్యక్తి కాకులమర్రి లక్ష్మణ్ బాబేనని ఆయనకు జిల్లా గులాబీ బాధ్యతలు అప్పగించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవిని సుమారు పది మందికి పైగానే జిల్లాలో పలువురు ఆశావాహులు ఆశించారు. పార్టీని సరియైన మార్గంలో నడిపించాలంటే అర్థబలం, అంగబలంతో పాటు మంచితనం ఉండాలనే అంశాలను పరిగణలోకి తీసుకొని పార్టీ అధ్యక్షులు కేసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్లు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ములుగు ప్రాంతంలోని ఆదివాసీలు, బంజార గిరిజనులు, ఎస్సీ, బీసీ, మైనార్టీల ప్రజలతో పాటు అన్ని వరా ్గల నిరుపేద ప్రజలకు ఆయన అపర దానకర్ణుడు అనే పేరుంది. పస్రాపురం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటుంటే తన స్వంత ఖర్చులతో బోరు వేయించి వారికి సౌకర్యం చేశారు. జిల్లా వాసులకు అంబులెన్స్ ఉండాలని సుమారు రూ. 40 లక్షలు తన స్వంత ఖర్చుతో అంబులెన్స్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి తన ఔదార్యం చాటుకున్నారు. సుమారు 15 మంది పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదిస్తున్నాడు. అలాగే ఏటూరునాగారం, తిమ్మంపేట గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఎంబీబీఎస్ సీటు రాగా వారికి ఒక్కొక్కరికి 20 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఏటూరునాగారం మండలంలో ప్రతి పేదవారి ఇంట్లో ఎవరైనా చనిపోతే రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించడం, ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో గాని, ఏదైనా ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న వారికి తాను ఆర్థిక సహాయం చేయడంతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదవారికి దగ్గరుండి చికిత్సలు చేయించడం జరుగుతుంది. ప్రజల కోరిక మేరకు దేవాలయాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతుగా నగదు వెచ్చించి ఏర్పాటు చేస్తారు. ఎజెన్సీ ప్రాంతంలో అలాగే ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకే కాకుండా అన్ని మండలాల్లోని ప్రజలకు ఆయన సుపరిచితుడు. జిల్లా అధ్యక్ష పదవిని లక్ష్మణ్ బాబుకు అప్పగించడంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. సిబిఐ మాజీ డైరెక్టర్ విజయ రామారావు ఏటూరునాగారం రామన్న గూడెంకు గ్రామానికి చెందిన ఐపిఎస్ అధికారి కాగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆయనకు స్వయాన సోదరుడి కుమారుడు. పెద్దనాన్న ఆధ్వర్యంలో 2016 వ సంవత్సరంలో లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ పార్టీలో చేరి సామాన్య కార ్యకర్తగా పనిచేశాడు. ఏటూరునాగారం జడ్పీటీసీ పదవిని ఆశించినప్పటికీ బిఆర్ఎస్ టికెట్ ఆయనకు ఇవ్వకుండా కుసుమ జగదీశ్వర్కు కేటాయించడంతో నిరాశ చెందకుండా ఆయన గెలుపుకు కృషిచేశాడు. అప్పటి నుండి సైతం తనకు ఎలాంటి పదవి లేకుండా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పాటుపడ్డాడు. ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన కుసుమ జగదీశ్వర్ అకాల మరణం చెందడంతో ఈ రెండు పదవులు ఖాళీ అయ్యాయి. దీనితో కొద్ది రోజుల పాటు పార్టీ కార్యక్రమాలు స్తంభించడంతో జడ్పీ వైస్ చైర్మన్గా ఉన్న బడే నాగజ్యోతిని జడ్పీ చైర్పర్సన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటంతో పార్టీలో కొంతమంది పదవిని ఆశించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ బాబును నియమిస్తూ పార్టీ అధిష్టానం మంగళవారం సాయంత్రం ప్రకటించింది. ఆయన నియామకం పట్ల పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మక ంతో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించిందని, తాను పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు. జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ లో ఇప్పటి వరకు ఎవరి మధ్యనైనా ఎలాంటి విబేధాలు ఉన్న అందరితో మాట్లాడి సమన్వయం చేసి ఐక్యతను పెంచి అందరిని సమానంగా చూస్తానని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. ములుగు నియోజవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర ్తలు, అభిమానుల సహకారంతో భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసిఆర్కు కానుకగా అందిస్తామని ఆయన తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన సిఎం కేసిఆర్కు, వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్కు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డికి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్లకు లక్ష్మణ్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు వార్త

## తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**కేసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి**

**పట్వారిపల్లె నుండి 50 మంది బిజెపిలో చేరిక**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్**

**బిజెపి మండల అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి**



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బిజెపితోనే అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్లాల్ పిలుపునిచారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పట్వారిపల్లె గ్రామ యువజన సంఘానికి చెందిన 50 మంది బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ నిరంకుశ పాలనతో ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని వారు అన్నారు. మరోసారి బిఆర్ఎస్ కు అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని అమ్ముకు తింటారని, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను యువత ఆకర్శితులై బిజెపిలో చేరుతున్నారని వారు పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నిల్లో ములుగు గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంటరీ కో కన్వీనర్ తక్కళ్లపల్లి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మందల విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు మందల రమణారెడ్డి, నాయకులు వైదుగుల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జింకల కృష్ణాకర్ రావు, మండల ప్రధాన కార ్యదర్శి గూడెపు సంతోష్, జిల్లా ప్రచార కార్యదర్శులు తక్కళ్లపల్లి సుమన్ రావు, నాయకులు రవిరెడ్డి, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల తిరుపతి, మండల కోశాధికారి పైడాకుల మల్లేశ్, కవ్వాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గాదె అరవింద్, పోరిక రాజేశ్, గాదె మహేష్, నాల పోగుల శ్రీకాంత్, గుండ్రు వెంకటేష్, అన్నవేని సందీప్, గాదె రాజేందర్, వేల్పుల రఘుపతి, అబ్బనవి అశోక్, గాదె రాజ్ కుమార్, దుస్స రాజయ్య, గాదె సదయ్య, గుగులోతు నవనిత, పెర్క రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రేస్

**బాదిత కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం**



**మంగపేట ఆగస్టు30, ప్రభాతవార్త**

ప్రతీ ఒక్క కార్యకర్తలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. బుధవారం కమలాపురంలోని గోదావరి రోడ్డులో బండిరి రాజు అనే వ్యక్తి మరణి ంచడంతో కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు బియ్యం, నగదు అందించారు. ఈసందర్భంగా గుమ్మడి సోమయ్య, కాంగ్రేస్ నాయకులు రాజు కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని వారికి బరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి 50కేజీల బియ్యం, నగదు అ ందించారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, కోల వివ, గూడూరు రంజిత్, పల్లె పురుషోత్తమ్, గార బాలక్రిష్ణ పాల్గోన్నారు.

## ములుగులో వైఎస్ఆర్టిపికి మూకుమ్మడి రాజీనామాలు



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని వైఎస్ఆర్టిపికి ఆ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో జిల్లాలోని ముఖ్య నాయకులు సుమారు 50 మంది సమావేశమై పార్టీలో జరుగుతున్న పరిణామాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 6 నెలలుగా వైఎస్సార్టిపి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ కార్యక్రమాలు చేపట్టకపోవడంతో కార్యకర్తల్లో నిర్లిప ్తత నెలకొందని దీనితో పలు అనుమానాలు కలుగుతున్నాయని ఆయన తెలిపారు. వైఎస్ఆర్టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు తన పార్టీని కాంగ్రేస్ పార్టీలో విలీనం చేస్తుందనే ప్రచారం జరుగుతుండటంతోనే తాము ఈ నిర్ణయం తీసుకునా ్నమని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పనిచేస్తే పార్టీ అధినాయకురాలు షర్మిలమ్మ కార్యకర్తలను, నాయకులను ఆరు నెలలుగా పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. ముఖ్య నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేశామని ఆయన తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు త్వరలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు పాయం నర్సింగరావు, ఎం. నరసింహ, జిల్లా ఆదివాసీ అధ్యక్షుడు ఎక్క సత్యం, జిల్లా కార్యదర్శి వలస శ్రీనివాస్, ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్, గంగారం మండల అధ ్యక్షులు ఎం. సంతోష్, ఏటూరునాగారం యూత్ అధ్యక్షులు కబ్బాక ఆకాష్, రాహుల్తో పాటు సుమారు 50 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష పరిధిలోని ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధూసూదన్**

**పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్**



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు నిర్వ హించిన నిరసన దీక్షలో పీఆర్టీయుటిఎస్, ఎస్టీయుటిఎస్ ములుగు జిల్లా శాఖలు సంపూర్ణ మద్దతు తెలిపినట్లు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగ పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేస్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు ఐఈఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు దాదాపు 14 సంవత్సరాలు నుండి వెట్టిచాకిరి చేస్తూ చాలా తక్కువ వేతనం తో పనిచేస్తున్నారని వారు తెలిపారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు అజ్మీర దశరథ్, గోవిందరావుపేట అధ్యక్షులు జన్ను శ్యామ్సన్లు, పీఆర్టీయు టిఎస్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, రాజయ్యలు పాల్గొన్నారు.

# నర్సంపేటలో మొదలైన రాజకీయ సందడి





**పరోక్ష ప్రచారానికి శ్రీకారం చుట్టిన నేతలు**

**నర్సంపేట- ప్రభాతవార్త:** రెండు నెలల్లో శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నందున నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ సందడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న నర్సంపేట శాసన సభ ఎన్నికలు ఎప్పుడైన రసవత్తరంగా కొనసాగుతాయని దశాబ్ధ కాలం నుంచి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుంచి రెడ్డిల ఆదిపత్యమే కొనసాగింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆరు నెలల ముందు నుంచే నాయకులు తమ రాజకీయ కార్యకలాపాలకు శ్రీకారం చుడుతూ తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా నర్సంపేటలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటి ఉంటుంది. ఈ సారి భారతీయ జనతా పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన తగ్గా పోరులో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి 16ఓట్ల మెజారిటితో గెలుపొందారు. 1994 నుంచి నేటి వరకు నర్సంపేట స్థానం జనరల్‌కు కేటాయించినందున రెడ్డి కులస్తులే భరిలో నిలుస్తున్నారు. 1994లో రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలిచినందున వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. తిరిగి 2009లో రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే గెలుపొందగా ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున మాధవరెడ్డికి టిక్కెట్ రాకపోవడంతో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్దిసుదర్శన్‌రెడ్డిపై అనూహ్యంగా విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో గెలుపొందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి గత నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులను ఒప్పించి ప్రత్యేక నిధులు మంజూరి చేయించి అభివృద్ధికి పాటుపడుతూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారం లేకపోయినప్పటికి ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. 2018లో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయారు. గత రెండు సంవత్సరాల క్రితం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి ఈ సారి నర్సంపేట నుండి ఆ పార్టీలోనుంచి భరిలో దిగి పోటీ చేయనున్నట్లు ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 115 అసెంబ్లీ స్థానాల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు ఖరారైంది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతి మాధవరెడ్డిని ఖరారు చేసినట్లు అదిష్టానం నుంచి సంకేతాలు వచ్చాయి. ఇక బిజెపి నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలవడం ఖాయమని తెలుస్తుంది. వీరు ముగ్గురు నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులే ఎవరికి వారు బలమైన క్యాడర్‌తో ముందుకు పోతున్నారు. మరోసారి గెలుపు నాదేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రచారం చేసుకుంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రోజుకో ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపడుతూ ప్రజల మద్దతు పొందుతున్నారు. మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో టిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు ప్రవేశపెట్టగా ఈ పథకాల ఆకర్షణతో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున భరిలో నిలిచే దొంతి మాధవరెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, మిషన్ భగీరథ పథకంతో పాటు ఇతర అమలు కాని పథకాలను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తూ కార్యకర్తల్లో మనోభావాలను పెంపొందించుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ఇప్పటికే ఇంటింటా ప్రచారం చేస్తూ ముందుకు పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను క్యాచ్ చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఇక బిజెపి పార్టీ నుంచి భరిలో నిలిచిన రేవూరి ప్రకాష్‌రెడ్డి ఏడాది కాలం నుంచి నియోజకవర్గంలో పార్టీ భలోపేతం చేసే కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పాత తెలుగుదేశం క్యాడర్‌ను అంతటిని ఏకం చేస్తూ పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తూ ముందుకు పోతున్నారు. తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన అభివృద్దే తనను గెలిపిస్తుందని అభివృద్ధిపై ప్రజల్లో చర్చకు సిద్ధమని పలుమార్లు తన ప్రత్యర్థులకు సవాలు విసిరారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ అంతగా లేకపోయినప్పటికి ప్రకాష్‌రెడ్డి గతంలో ఉన్నత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, శ్రేణులను పార్టీలోకి రప్పించి అంతకు ముందు బిజెపి నాయకులతో కలిసి ముందుకు పోతున్నారు. ఏదేమైనప్పటికి ఈ ముగ్గురు మూడు పార్టీల నుంచి భరిలోకి దిగడం ఖాయమని ఖరారైంది. గెలుపు విషయానికి వస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటి ఉందని రేవూరి ప్రకాష్‌రెడ్డి తన ఓటు బ్యాంకును కాపాడుకుంటే ఏ పార్టీ లాభ పడుతుందనే అంచనాలను రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏదేమైనప్పటికి కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ ఉందనే భావన నియోజకవర్గం రాజకీయ నాయకులు, మేదావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నందున ఈ ముగ్గురు నాయకులు తమదైన పద్దతుల్లో కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోతున్నారు.

# దేశచరిత్రలోనే తొలిసారి పంట నష్టానికి ఇన్పుట్ సబ్సిడీ విడుదల

## పంట ఏదైనా ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం

## గ్రామ గ్రామాల్లో రైతుల సంబరాలు

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి





**దుగ్గొండి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

దేశం చరిత్రలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అకాల వడగండ్లతో పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా ఏ పంటకైనా రూ.10వేల నష్టాన్ని అందిస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అడవిరంగాపురం, మధిర, మందపల్లి, వెంకటాపూర్, చాపలబండ, రేకంపల్లి, మందపల్లి, శివాజీనగర్, గిర్నిబావి, పీజీతండా, రాజ్యతండా గ్రామాల్లో పంట నష్టపోయిన 2907 మంది రైతులకు 3,97,79,000 రూపాయల చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నల పక్షపాతి రాష్ట్ర ప్రభుత్వమని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతన్నల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతుబంధు, రుణమాఫీ, ప్రభుత్వ ఆధ్వర్యంలో పంటల కొనుగోలు, నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, 24గంటల విద్యుత్ సౌకర్యం, కాళేశ్వరం ప్రాజెక్టు, పాఖాలకు గోదావరి జలాల మళ్లింపు ఇలా ఎన్నో పథకాలతో పాటు సబ్సిడీలను అందించిన ఏకైక ప్రభుత్వం మన బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. దేశంలో ఎక్కడ కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు పరిచిన రాష్ట్రం లేదన్నారు. ప్రత్యేక చొరవతో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందజేసిన సీఎం కేసిఆర్‌కి, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రైతూంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఏడిఎ శ్రీనివాసరావు, ఏవో దయాకర్, సర్పంచ్‌లు కూస సమత రాజు, రేవూరి సురేందర్‌రెడ్డి, కొండెం రమాదేవి, విజేందర్‌రెడ్డి, ఎంపిటిసి పిండి కుమారస్వామి, తోకల నర్సింహారెడ్డి, మొగ్గం మహేందర్, రవీందర్, మేర్గు రాంబాబు, శంకేషి కమలాకర్, ఏఇవో మధు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి విరాళం అందచేసిన మంత్రి

**దేవరుప్పుల, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ముదిరాజుల కులదైవం పెద్దమ్మ గుడి నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.5లక్షలు అందచేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, పెద్దమడూరు గుడి నిర్మాణంకోసం మంత్రిని అడిగిన వెంటనే స్పందించి రూ.5లక్షలు మంజూరు చేశారని ముదిరాజ్‌సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పానుగంటి గిరి, మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్‌నాయక్, జిల్లా యువజన నాయకులు పానుగంటి కృష్ణ, గ్రామపార్టీ కార్యదర్శి పోచంపల్లి కొండయ్య, పాలకేంద్ర చైర్మన్ పెండల సత్యనారాయణ, వార్డుసభ్యులు ఎం.రాములు, పి.సాయిలు, ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు బి.మారయ్య,



కార్యదర్శి చెరుకు జలేందర్, ఎం.యాదయ్య, సోమయ్య, యాదయ్య, దశరథ, కొంతం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తా : మంత్రి దయాకర్ రావు

**తొర్రూరు,ఆగస్టు 30,ప్రభాతవార్త**

బేడ బుడగ జంగాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చొరవతో తొర్రూరు లోని అన్నారం రోడ్డులో బేడ బుడగ జంగాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం నిమిత్తం ఎకరా భూమి,రూ.1 కోటి కేటాయించారు.దానికి హర్షం వ్యక్తం చేస్తూ హనుమకొండలో మంత్రిని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి,పేర్ల యమునా జంపన్నల ఆధ్వర్యంలో చేడ బుడగ జంగాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.భూ కేటాయింపు,నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను మంత్రి జంగాల నాయకులకు అందజేశారు.అనంతరం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీఎం కేసీఆర్,రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యమిస్తున్నట్లు,దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలోనూ వారికి సముచిత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.తొర్రూరు మండలంలోని ఎంపీపీ,మూడు కౌన్సిలర్ పదవులు బేడ బుడగ జంగాలకు కేటాయించి వారి రాజకీయ అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.దళిత బంధు ద్వారా రాష్ట్రంలో సుమారు 19 లక్షల కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు బేడ బుడగ జంగాలకు డివిజన్ కేంద్రంలో స్థలం కేటాయించి ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మా సంఘం మంత్రి దయాకర్ రావు వెంటా ఉండి భారీ మెజార్టీతో గెలిపిచెందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యమ్రంలో ఏఎమ్‌సీ డైరెక్టర్ అల్లం అరు ‌జ న్‌రాజు,అమ్మపురం సర్పంచ్ కడెం యాకయ్య,నాయకులు



కిన్నెర పాండు,చార్ల కృషి,గంధం గోపాల్,తూర్పాటి నాగరాజు,పత్తి శ్రీనివాస్,పస్తం సైదులు, లింగమల్లు, గరువయ్య, వెంకటేశ్వర్లు, సాయిముకేష్, మస్తాన్, మూర్తి, శశాంక్, కళ్యాణి, నగేష్, సాగర్, రూబేష్

# వరంగల్‌లో రౌడీషీటర్ నజీర్ దారుణ హత్య

## రౌడీషీటర్ హత్యతో ఉలిక్కిపడిన నగరం... కత్తులు రాడ్లతో హతమార్చిన దుండగులు



**వరంగల్ క్రైం ఆగష్టు 30 ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ పరిదిలోని శివనగర్‌కు చెందిన రౌడీషీటర్ నజీర్ ధారుణ హత్యకు గురైయ్యాడు. ఉత్తరప్రదేశ్‌కు కు చెందిన నలుగురు వ్యక్తులు ఇనుప రాడ్లతో తలపై కొట్టడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎక్కడో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన దినసరి కూలీలు స్థానిక రౌడీషీటర్‌పై దాడిచేసి హత్యచేయడం నగరంలో చర్చనీయంశంగా మారింది. ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకుని హత్యకు సంబందించిన వివరాలు సేకరించి భాఢీని పోష్టుమార్టంకు తరలించారు. స్థానిక పోలీస్ ఇన్స్‌పెక్టర్ టి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ శివనగర్ రెండవ ఫ్లాట్‌ఫాం వైపు ఉన్న బార్‌షాప్‌లో మంగలవారం రాత్రి నజీర్‌ను కొట్టి చంపినట్లు తెలుస్తుందిని అన్నారు. దాడి చేసిన వ్యక్తులు నజీర్ చనిపోయాడనే నిర్ధారించుకుని ఆతర్వాతే ఘటన స్థలం, నుండి వెల్లిపోయారని సమాచారం అందినట్లు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి ప్రాంతంలో మధ్యం మత్తులో ప్రారంభం అయిన గొడవ పెరిగి హత్యకు దారి తీసినట్లుగా అనుమానిస్తున్నామని అన్నారు. స్థానికేతరులు చేసిన దాడిలో బాగంగా విచారణ చేయగా మృతుడు వడ్డీ గిరిగిరి వ్యాపారం చేసేవాడని



కొంతకాంలంగా మధ్యప్రదేశ్‌కు చెందిన వారు డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించక పోవడం ఎన్నిసార్లు అడిగినా వారు తప్పించుకును తిరగడం ఈ క్రమంలో గోడవలు జరిగాయని అన్నారు. మంగళవారం నిందితులను పట్టుకుని నిలదీసే క్రమంలో మాటమాట పెరిగి హత్యకు దారి తీసినట్లు ప్రాధమిక విచారణలో తేలిందిని కేసునమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని త్వరలో నిందితులను పట్టుకుని చట్టం ముందు నిలబెడుతామని మిల్స్‌కాలనీ ఇన్‌పెక్టర్ టి.సురేష్ తెలిపారు.

# నగర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

## నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
అన్నా చెల్లెళ్ళు లేదా అక్కా తమ్ముళ్ల మధ్యన రక్త సంబంధాన్ని ఎల్లవేళలా గుర్తు చేస్తూ ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను ప్రతి సంవత్సరం ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం, చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ ఎంతో ఆప్యాయంగా అన్నయ్య చేతికి కట్టేదే రక్షాబంధన్(రాఖీ పండుగ) అని ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర ప్రజలకు ప్రతి ఇంటా ఆప్యాయతో కూడిన వాతావరణంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ నగర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.





# తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

## ఈఆర్వో/జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## ప్రతి బుధవారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఈఆర్వోజీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. బుదవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో 106 వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఏఈఆర్వోతో కలిసి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు గాను సరైన ఓటర్ల జాబితాను తయారు చేయుటకు ఎన్నికల కమీషన్ తీసుకుంటున్న చర్యల గురించి ఆయన వివరించారు. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా కొత్త ఓటర్ల నమోదు తొలగింపులు 1400 ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రానికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న పీడబ్ల్యూడి ఓటర్లు, ట్రాన్స్‌జెండర్‌లను గుర్తించి ఓటు హక్కు



కల్పించేలా సహకరించాలని రాజకీయ పార్టీలను ఆయన కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సలహాలను సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. వాస్తవమైన ఓటర్ల లిస్టు తయారీ ఎన్నికలు సజావుగా నిర్వంహించడం గాను ప్రతి బుదవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్, తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ సిపిఎం పార్టీల నుండి కుమారస్వామి శ్యామ్‌సుందర్, రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యత ఉండదా?

## పరకాల బీసీల్లో నిరాశ గళం!

## నివురు గప్పిన నిప్పులా అసంతృప్తిలు

**(పరకాల-ప్రభాతవార్త)**
జనరల్ స్థానమైన పరకాల సెగ్మెంట్‌లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆ వర్గీయులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు.ఈ క్రమంలో తొలుత అభ్యర్థుల జాబితా ప్రకటించిన బిఆర్ఎస్ అధిష్టానం జాబితాలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని నివురు గప్పిన నిప్పులా అసంతృప్తులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.ఇటీవల కొంతకాలంగా బీసీ వర్గీయులు తమ కులానికి చెందిన నేతకే టికెట్ కేటాయించాలని బహిరంగంగా ప్రకటనలు చేశారు.అయినా వారికి ఓం ప్రథమంగా నిరాశే దక్కింది.అలగే ప్రదాన ప్రతిపక్ష పార్టీలైన బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుంచి కూడా బీసీ వర్గీయులే టికెట్ కోసం ప్రాధేయపడుతున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ వర్గీయులు తమకే టికెట్ కేటాయించాలని ఆ పార్టీ అధిష్టానానికి దరఖాస్తులు సమర్పించారు.ఆ దరఖాస్తుల ప్రక్రియ 25 నాటికి ముగిసింది.అయితే ఆ పార్టీ నియోజకవర్గానికి 3 అభ్యర్థులను ఎంపిక,స్క్రీనింగ్ కోసం పార్టీ అధిష్టానానికి సమర్పించనుందని సమాచారం.ఆ ముగ్గురిలో ఎవరిని అధిష్టానం ప్రకటిస్తుందోనని ఉత్కంఠలో ఆ పార్టీకి చెందిన అభ్యర్థులు నిరీక్షిస్తున్నారు.అలాగే బిజెపిలో కూడా బీసీ వర్గానికి చెందిన అభ్యర్థులు పరకాల టికెట్ బరిలో ఉన్నారు.అయితే అధిష్టానం ప్రసన్నత ఎవరి వశం కానున్నదోనని ఆశావాహులు ఆతృతలో ఉన్నారు.పరకాల సెగ్మెంట్ బరిలో ఎవరున్నా నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారనుందని రాజకీయ విశ్లేసకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.దీనతో పాటు ఓటర్లు ఎలంటి అభివృద్ధి కాంక్షిస్తున్నారో దానిని కూడా పరిగణనలోకి తీసుకుని ఆయా పార్టీలు మేనిఫెస్టో విడుదల చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఎందుకంటే గెలిచిన ఆ అభ్యర్థిని ప్రశ్నించే హక్కు ఓటర్లుకు ఉంది కదా అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.




# ఎమ్మెల్యే సతీష్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కితీసుకోవాలి

## నిరాదారమైన ఆరోపనలు చేస్తే మండలంలో తిరగనియ్యం

## బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్



**ఎల్కతుర్తి ఆగష్టు 30 ప్రభాతవార్త:**
హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌బాబుపై కాంగ్రెస్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాక్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హన్మకోండ జిల్లాపరిషత్ చైర్మన్ డా.సుధీర్‌కుమార్ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన నచ్చకే ప్రజలు గద్దె దించారని ఇంకా ఏదోకావాలని మా ఎమ్మెల్యేపై నోరు జారడం దిగజారుడు తనం అన్నారు. ఎన్నిరకాలుగా ఆరోపను చేసినా బిఆర్ఎస్‌ను ఓడించలేరని అభివృద్ధికి కట్టుబడిన ఎమ్మెల్యే సతీష్‌ను ఓడించడం మీ సాధ్యం కాదని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికాంలో ఉండి మీరు ఎంపిగా చేయని అభివృద్ధి ఎమ్మెల్యే ఆచరణలో పెట్టి చేసి చూపించాడని ఓటమి భయంతో నిరాధారమైన ఆరోపనలు చేస్తే నియోజక వర్గంలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవిందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అద్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండేటి సతీష్, జాగ్రుతి మండల అద్యక్షులు విక్రమ్ గౌడ్, కార్యదర్శి జూపాక జడ్సన్, మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, సురేశ్ రెడ్డి, సాతూరి చంద్రమౌళి, ఎంపిటిసి కోంరయ్య కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చీఫ్‌విప్‌ను కలిసిన యాదవ సంఘం కౌన్సిల్ సభ్యులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఇటీవల సీఎం కేసిఆర్ ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరలా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకుగాను ఆయనను క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజు, బిక్షపతిమాదిగ, నటరాజ్, సుధాకర్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



జనగామ వార్త



# కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు ప్రగతికి సోపానాలు

**-కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**



*జనగామ టౌన్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):* కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో పథకాలను వెంటనే అమలుపరుస్తామని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని 11,12వార్డుల పరిధిలో విద్యుత్ కార్యాలయం నుంచి పెద్దమోరీ వరకు, అదేవిధంగా వీవర్స్ కాలనీలో 12వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి శ్రీరాం శ్రీనివాస్, 11వార్డు కాంగ్రెస్‌పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి బొంతపల్లి నాగరాజుతో కలిసి బుధవారం ఉదయం కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఆప్యాయంగా పలకరిస్తు మార్నింగ్ వాక్ విత్ కొమ్మూరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో పథకాలను వెంటనే అమలుపరుస్తామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఇస్తున్న హామీలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండిసుధాకర్, జిల్లా నాయకులు ఉడత రవియాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోట శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బిర్రు సత్యనారాయణ, కోడం శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా టీడీపీ రాష్ట్ర నాయకులు రామిని హరీష్

*జనగామ టౌన్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):*



జనగామ జిల్లాకేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, స్వచ్ఛంద సేవకులు రామిని హరీష్ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటు వారికి అండగా నిలుస్తున్నారు. ఇటీవల జనగామకు చెందిన ఇరువురు యువకులు ప్రమాదవశాత్తు కాళ్లు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం వారిని రామిని హరీష్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆ ఇరువురు యువకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు హరీష్‌కు ధన్యవాదాలు తెలియచేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):* మండలంలోని రాఘవాపూర్ గ్రామానికిచెందిన బట్టమేకల వెంకటయ్య యాదవ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమాన్యుయల్ రాజు బుధవారం మృతుడి కుటుం సభ్యులను పరామర్శించి కొంత ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నలిమేల ఏలియా, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, నాయకులు చేపూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

*తరిగొప్పుల, ఆగస్టు 30, (ప్రభాతవార్త):*



ట్రాక్టర్ సాయంతో సాగుచేస్తున్న పత్తివంటను ధ్వంసం చేసిన కేసులో మండలకేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను 14రోజులు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. మండలకేంద్రం శివారులోని సర్వేనంబర్ 213లోగల 25గుంటల భూమిని నర్సాపూర్ గ్రామానికిచెందిన ఎంగల మల్లేశ్ మండలకేంద్రానికి చెందిన యాటెల్లి సుదర్శనం వద్ద 2009వ సంవత్సరంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాడు. ఇట్టి 25గుంటల భూమిని యాటెల్లి సుదర్శనం తన కుమార్తె పేరున రిజిస్ట్రేషన్‌గా ఉన్న భూమి ఎంగల మల్లేశం పత్తిసాగు చేస్తున్న క్రమంలో దామెర నూతన కుమార్, ఎడ్ల నవీన్ ట్రాక్టర్ సహాయంతో పత్తివంటను నాశనం చేసినందున బాధిత రైతు ఎంగల మల్లేశం ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పర్చగా ఎడ్లనవీన్, దామెర నూతన్‌కుమార్‌కు 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కడియం

*జఫర్‌గడ్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):*



మండలంలోని పలు గ్రామాలలో వివిధ గ్రామాల్లో మరణించిన కుటుంబాలను మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా జఫర్‌గడ్ మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన వాసం కృష్ణమూర్తి తల్లి మల్లికాంబ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలకేంద్రంలో సంఘ లక్ష్మీనారాణ అనారోగ్యంతో మరణించగా మంచాల సాంబరాజు విషపురుగు కుట్టి మరణించగా ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సూరారం గ్రామం మాజీ ఎంపీటీసీ సికిందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తీగారం గ్రామంలో మరణించిన ఉద్దెమారి వెంకటస్వామి, కూన వెంకటయ్య కుటుంబ సభ్యులను కడియం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయా కుటుంబ సభ్యులను పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎస్పీనాయకుల ముందస్తు అరెస్టు

*తరిగొప్పుల, ఆగస్టు 30, (ప్రభాతవార్త):* బీసీ సామాజిక వర్గానికిచెందిన జన్నయ్య గత మూడురోజుల క్రితం అదృశ్యమయ్యాడు. ఈవిషయంలో మంత్రి జగదీష్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తు జన్నయ్య కుటుంబానికి మద్దతుగా బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయ ముట్టడికి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. అందుకుగాను మండల పార్టీ నాయకులు కలిసి ఆ కుటుంబానికి మనోధైర్యం నింపడానికి బయలుదేరుతుండగా ముందస్తుగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా బహుజన్ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి, మండల ఇన్‌చార్జి దామెర మైఖేల్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో న్యాయమార్గాలను నిలువరించలేరని, బీఆర్‌ఎస్ పార్టీ ఓటమి భయంతోనే ఇట్లాంటి వాటికి పాల్పడుతుందని అన్నారు.



## మహాధర్నాను విజయవంతం చేయండి

*పాలకుర్తి, ఆగస్టు 30, (ప్రభాతవార్త):*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని బుధవారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానం మీద స్పష్టతను ఇవ్వాలని, నూతన పీఆర్‌సీకి కమిటీ వేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో తెచ్చిన నెప్ 2020ని రద్దుచేయాలని, ఇన్‌కమ్ టాక్స్ పరిధిని 8లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ భాగస్వామ్య సంఘాల నాయకులు చిక్కుడు శ్రీనివాస్, టి.హేమలత, వి.బాబయ్య, సిహెచ్.రమేష్, ఇమ్మడి అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, చిదురాల శ్రీనివాస్, ఎండి.షరీఫ్, డి.రాములు, తోట వెంకట్, శాగ నర్సయ్య, గంధసిరి ప్రసాద్, వై.విజయరాణి, ఆర్.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన భూమిపూజ

*తరిగొప్పుల, ఆగస్టు 30, (ప్రభాతవార్త):* మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో గ్రామాభివృద్ధి ప్రధాత అర్జుల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ కమిటీ హాల్ భవన నిర్మాణంకోసం భూమిపూజను బుధవారం చేశారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డినడ యాదగిరిరెడ్డి పెద్దపీట వేశారని తెలియచేస్తు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, ఎస్‌ఎంసీ చైర్మన్ నీల సంపత్, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్, వార్డుసభ్యులు ఐలయ్య, భాషబోయిన వెంకట సిదనదయ్య, పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**-ప్రతి గ్రామంలో నాలుగు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**-టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్**

*టేకుమట్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ఒక్క సిసి కెమోరా (నిఘానేత్రం ) వంద మంది పోలీసులతో సమానం అని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామా పంచాయితీ ఆవరణలో సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన



సదస్సుకు ఎస్సై గట్ల సుధాకర్ హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామాంలో ప్రధాన కూడలిల మధ్య నాలుగు సీసీ కెమెరాలు (నిఘా నేత్రాలు ) ఏర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో దొంగతనాలు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించవచ్చని, ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలందరూ ఐక్యతతో సహకరాం అందించుకుంటూ సిసి కెమెరాలు (నిఘా నేత్రాల ) ఏర్పాటుకు సహకరించాలని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, ఎంపిటిసి ఏనుగు తిరుమలలో లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ పుప్పాల రాజు, గ్రామ పంచాయితీ కార్యదర్శి బొమ్మ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ మహేందర్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలి

**- మెడికల్ షాపును ప్రారంభించిన పొంగులేటి**

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*



ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని, అందుబాటు ధరల్లో మందులు అందజేయాలని, ప్రజల మన్ననలు పొందాలని వ్యాపార రంగంలో మరింత వృద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ



చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, దంతెలబోర ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం లేపాక్షి రోడ్‌లో ఏర్పాటు చేసిన శ్రీసీతారామ జనరిక్ మందుల షాపును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 50 నుంచి 70 శాతం వరకు తక్కువ ధరలకు అందుబాటులో ఉంచడం, బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన రోగులకు అదనపు భారం పడకుండా తక్కువ ధరలకు మందులు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, నూకల రంగారావు, కొమ్ము వెంకట రమణారావు, దివాకర్, గద్దల ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## వీకే7 మైన్‌ను సందర్శించిన రజాక్



*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 మైన్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మైన్‌లోని వాటర్ పొజిషన్, పంపుల పొజిషన్, మ్యాన్ పవర్, ఉద్యోగులకు సంబంధించిన విషయాలపై మేనేజర్ జర్పుల శంకర్‌తో చర్చించారు. అనంతరం సబ్‌మెర్సిబుల్ పంపులకు సంబంధించిన సర్ఫేస్‌బోర్‌హోల్స్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారి ఓం ప్రకాష్, సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, పిట్ కార్యదర్శి శనిగరపు శంకర్, వల్లాల శంకర్, బాలేరు, కుంచె సత్యనారాయణ, నిమ్మల రాజేశ్వరరావు, భరత్, భాగం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కాంపౌండ్ కేసులు, ఈ పెట్టి కేసులను పరిష్కరించుకోండి

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*



క్రిమినల్ కాంపౌండ్ కేసులు, ఈ పెట్టి కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. బుధవారం కొత్తగూడెం పోలీస్ అధికారులతో కోర్టులో సమీక్షించారు. వచ్చేనెల 2వ తేదీన శనివారం జిల్లా కోర్టులో ముందస్తు లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ పీవీడీ లక్ష్మి, రావి విజయకుమార్, ఏపీపీ విశ్వశాంతి, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రూ.4 వేల కోట్లను ప్రభుత్వం వెంటనే సింగరేణికి చెల్లించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*



సింగరేణి వ్యాప్తంగా 23 నెల 11వ వేతన ఒప్పందం ఏరియల్స్ చెల్లించాలని, అలాగే లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ నాలుగు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి యాజమాన్యానికి చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీ ఆధ్వర్యంలో కార్మికులందరికీ మైన్స్ డిపార్ట్‌మెంట్‌లలో నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం ఎస్‌వోటు డైరెక్టర్ (పా) వరప్రసాద్‌రావుకు మెమోరాండం అందించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మందా నరసింహారావు, రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వరరావు, రాజారావులు ఉన్నారు.



# పాలకుర్తి వార్త

## విద్యావిధానాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

*పాలకుర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*



విద్యావిధానాలపట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని బీఆర్ఎస్వీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోశాల పవన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యావ్యవస్థకు బీజేపీ చేసిందేమీ లేదని కేంద్రీయ విద్యాలయాలు జవహర్ నవోదయ విద్యాలయాలు జిల్లాకు ఒకటి ఇవ్వాల్సి ఉందని సైనిక స్కూల్, కాలేజీలు లేవన్నారు. దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు కేంద్రానికి విన్నవించుకున్నా అవకాశాలు కల్పించలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకోసం 1.30లక్షల ఉద్యోగాల కల్పన, కొత్తగా 90వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ ఇచ్చారని ఐటీ పరిశ్రమల వలన లక్షలాదిమంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. విద్యార్థులలో నైపుణ్యాల పెంపునకు శిక్షణ, టీహబ్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు.

## కుట్టుమిషన్ శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

*దేవరుప్పుల, ఆగస్టు 30, ప్రభాతవార్త:*



దేవరుప్పుల గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని అభ్యర్థులకు చీరలు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడేవిధంగా గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అందరూ స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా శిక్షణకేంద్రాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, మండలపార్టీ కార్యదర్శి చింతరవి, పాలకుర్తి దేవస్థాన ఆలయ కమిటీ మెంబర్ తీగల సత్తయ్యగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, జక్కుల గంగరాజు, రెడ్డిరాజుల అబ్బసాయిలు, గొడిశాల మల్లేశ్, జోగు అయిలుమల్లు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మధు, యువజన నాయకులు నడిదే రాజు, నాతి శ్రీను, ఉప్పుల పరశురాములు, చింత సోమయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ట్రయాంగిల్ లవ్ స్టోరీ షార్ట్ ఫిలిం సీడీ ఆవిష్కరణ

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

ట్రయాంగిల్ లవ్ స్టోరీ షార్ట్ ఫిలిం సీడీని బుధవారం దర్శకుడు, నటుడు, కొత్తగూడెం పట్టణం మధురబస్తీకి చెందిన బొమ్మ హరిప్రసాద్ ఆవిష్కరించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని వారి కష్టాన్ని వృధా చేయవద్దనే సందేశంతో రూపొందించాడు. అలాగే ప్రేమ పేరుతో మహిళలను వేదించవద్దని, ఫ్రెండ్‌షిప్‌కు విలువ నివ్వాలని చెప్పేదే ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీ కథ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు వెంగళ కనకయ్య, వలస సత్యప్రసాద్, మురళీకృష్ణలు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరసన

**- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, బీజేపీ**

*భూపాలపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:* జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూర్‌నగర్‌లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు నిరసన దీక్ష చేస్తున్నారు. బుధవారం వీరి దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. వీరికి కాంగ్రెస్, బీజేపీ పార్టీ సంఘీభావం తెలిపింది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డిలు వేరువేరుగా సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వ కార్యక్రమాలను



క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి విద్యాశాఖకు వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అండగా తాము ఉంటామని భరోసా కల్పించారు. అలాగే, వీరితో పాటు తీన్మార్ మల్లన్న టీం సైతం వీరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ తీరుపై తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మండిపడ్డారు.

## మృతుల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత

*మహాముత్తారం, ఆగస్టు30, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం యత్నారం గ్రామానికి చెందిన కోడి రాజు, అనోదుల శ్రీకాంత్ ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీను ఆదేశాల మేరకు మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అద్యక్షుడు అనుప వెంకటయ్య ఆద్వర్యంలో బుధవారం ఆయా కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రేస్ పార్టీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా కష్టసుఖాల్లో అండగా ఉండి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడం సుగుణ, నాయకులు పెద్దల కిష్టయ్య, బండి రాజు, కోడి లచ్చయ్య, చీడం రాజేందర్, కోడి మదుకర్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలి

*భూపాలపల్లిరూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*



విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళుతున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా చేస్తున్న వారి సమ్మెకు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. అదే విధంగా 2వ ఏఎన్ఎంలు చేపట్టిన నిరాహారదీక్షలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు సామల మదుసూదన్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, సురేష్ ముని తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

*మహాముత్తారం, ఆగస్టు30, ప్రభాతవార్త*



మహాముత్తారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించి వారికి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సదూపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్ధులతో మాట్లాడారు. కాంపౌండ్‌లోపల గల పిచ్చి మొక్కలను తొలగించాలని, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖాధికారి కిషన్‌రావు, పాఠశాల, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

*భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త*



సెప్టెంబర్ 2 లోక్ అదాలత్, సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో బుధవారం లోక్ అదాలత్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అధాలత్‌ల ద్వారా గతంలో ఉన్న కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జీ రాంచంద్రరావు, అడిషినల్ ఎస్పీ రమేష్, ఎక్సయిజ్ డీఎస్పీ లింగాచారి, డీఎస్పీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

*మహాముత్తారం, ఆగస్టు30, ప్రభాతవార్త*



మహాముత్తారం తహసీల్దార్ శ్రీనివాస్‌ను బుధవారం సింగిల్ విండో చైర్మన్ సోమ శాంతకుమార్, కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి తూటి భాస్కర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. సర్పంచ్ భూషి దేవేందం ‍రెడ్డి, గంట వనజ, కొండల్‌రెడ్డి, అల్లాఉద్దీన్, సమ్మక్క పాల్గొన్నారు.

## ఉచిత కోర్సుల శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

*కోల్‌బెల్ట్, ఆగస్టు30, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ ఆద్వర్యంలో సింగరేణి సేవా సమితి సహకారంతో నిర్వహించే ఉచిత వృత్తి విద్యా కోర్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆర్ధిక సంవత్సరంలో మహిళల కోసం టైలరింగ్ శిక్షణ కోసం నలుగురు, మగ్గం శిక్షణ కోసం ముగ్గురు, బ్యూటీషియన్ కోర్సుల శిక్షణకు ఇద్దరు శిక్షకుల కోసం సింగరేణి సంస్థ ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని వెల్లడించారు. ఇందుకోసం సెప్టెంబర్ 10 లోపు ఆసక్తి కలవారు పర్సనల్ విభాగంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

*టేకుమట్ల ఆగస్టు 30, ప్రభాతవార్త*

మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు, రెండు వేల రూపాలయల జరిమానా విధిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్పెషల్ ఫోక్సో జెడ్జ్‌పి నారాయణ బాబు మంగళవారం తీర్పు వెల్లడించారు. టేకుమట్ల మండలంలోని ఓ గ్రామంలో జనవరి 01 తేది 2019 లో 17 ఏళ్ల బాలికను పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక యువకుడు కిడ్నాప్ చేయగా తల్లిదండ్రులు టేకుమట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై పల్లె నర్సింగ్ కేసు నమోదు చేశారు. తర్వాత ఎస్సై కోట రమణారెడ్డి విచారణ జరిపి కోర్టులో చార్జ్ సీటు దాఖలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్పెషల్ న్యాయమూర్తి పి నారాయణబాబు ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్ధవంతమైన వాదనలు వినిపించాన పిపి శివరాజు, కోర్టులో విచారణ సక్రమంగా జరగడానికి సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విషయంలో పాటు సాక్షులను సరిగా బ్రీఫ్ చేసి సాక్ష్యం చెప్పెలా చేసిన చిట్యాల సిఐ వేణుచందర్, టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ సాక్షులను కోర్టులో హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుల్ జ్యోతిలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అభినందించారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణ స్థల సేకరణలో వివాదం

**క్రిమి సంహారక మందు త్రాగి**

**ఒకరి ఆత్మహత్యాయత్నం**

*చిట్యాల, ఆగస్టు30, ప్రభాతవార్త*

మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం స్థల సేకరణలో వివాదం నెలకొంది. ఈ విషయంలో మానసిక ఆవేదనకు గురైన బాధితుడు తుమ్మ సహదేవ్ క్రిమి సంహారక మందు తాగి మంగళవారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలో సంచలం కలిగించింది. అధికారులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.....గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలకు ఇటీవల ప్రభుత్వం భవన నిర్మాణం కోసం ఈజీఎస్ పధకంలో నిధులను కేటాయించింది. ఏలేటిరామయ్యపల్లి గ్రామానికి మంజూరైన నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణం కోసం గత పది నెలలుగా స్థల సేకరణ కోసం ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. చివరకు



బాధితుడు తుమ్మ ఇంటి సమీపంలో గ్రామ కంఠం భూమి ఉందని గుర్తించినట్లు తెలిపారు. అయితే బాధితుడు మాత్రం తమ తాత ముత్తాతల నుండి స్థలాన్ని తాము అనుభవిస్తూ వస్తున్నామని తెలిపారు. స్థలానికి సంబందించిన ఆధారాలు అధికారులు బాధితుడి వద్ద లేవు. ఈ నెల 19 నుండి వివాదం కొనసాగుతుండగా ఈనెల 21న కలెక్టర్ గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. వెంటనే స్థలాన్ని సేకరించి భవన నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ సరోజన స్థలం అధికారులకు చూపిస్తే భవన నిర్మాణ పనులు చేపడతామని అన్నట్లు పేర్కొన్నారు. రెవిన్యూ మండల పరిషత్ అధికారులు ఈనెల 23న గ్రామాన్ని సందర్శంచి సహదేవ్ ఇంటి పక్కన గల స్థలంలో ముగ్గులు పోశారు. అధికారులు పోసిన ముగ్గులను చెరిపి వేసిన బాధితుడు సహదేవ్ గుడిసె కోసం ఏర్పాట్లు చేసుకున్నాడు. ఈ విషయమై అధికారులు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా స్థల వివాదంను పరిష్కరించాలని డిఎల్‌పిఓ సుధీర్‌కుమార్‌ను కోరారు. మంగళవారం సాయంత్రం డిఎల్‌పిఓ అధికారులతో కలసి సహదేవ్ వేసుకున్న కర్రలను తొలగించి జేసీబీ సహాయంతో గుంతలు తవ్వారు. మానసిక ఆవేదన గురైన సహదేవ్ తన పంట పొలం వద్ద ఉన్న క్రిమి సంహారక మందు మద్యం బాటిల్‌లో కలుపుకొని ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. అతనిని వెంటనే పరకాల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఆత్మహత్యయత్నంకు పాల్పడిన సహదేవ్ క్షేమంగా ఇంటికి రావాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రాఖీ

### -వర్సటైల్ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

రాఖీ వేడుకలను పట్టణంలోని వర్సటైల్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఖలీద్‌పాషా మాట్లాడుతూ.. అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. కులమతాలకు అతీతంగా రాఖీ పండుగను జరుపుకోవడం విశేషం అని ఆయన అభివర్ణించారు. అనంతరం విద్యార్ధినివిద్యార్థులతో రాఖీలు కట్టించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం



*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రతిఇంటికి అభివృద్ధి ఫలాలు అందాలని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం నిష్టగా పనిచేస్తుందని శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. బుధవారం రైతువేధికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాధిముభారక్, బిసిరుణాలు, సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కలిసి పంపిణి చేశారు. అన్ని మండలాలలో ప్రత్యేకంగా ఇంటింటికి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారదిశగా కృషి చేయడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో మట్టిరోడ్లు లేని విధంగా సిసిరోడ్లు, బీటిరోడ్లు ఏర్పాటు, వాటర్‌ట్యాంకుల నిర్మాణం చేసి నీటి సమస్య లేకుండా పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి అత్యధజక మెజార్టితో ఓట్లు వేయడం, మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రానున్న రోజులలో రాంపురం సమీపంలోని పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హమీఇచ్చారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సర్పంచులు భూక్య మోతిలాల్, సక్రు, రత్నావత్ శంకర్, బాణోత్ శ్రీను, నూనావత్ జ్యోతి, వట్టం జానకీరాణి, భూక్య బుజ్జి, భూక్య రాంబాయి, మాళోత్ జ్యోతి, గంగావత్ రుక్మిణి, గుగులోత్ తారాబాయి,పార్టి ప్రధానకార్యదర్శి లింగాల ఉమేష్, పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలువాల శ్రీనివాస్, షఫి, మందనపు బాస్కర్, కోటుత్తరయ్య, రావూజినాయక్, తహాశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడిఓ రవీందర్, మండల అధికారులు, తదితరులున్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలి

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి దళితబంధు, బిసిబంధు, గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు పార్టిలకు అతీతంగా, ఎటువంటి పైరవీలు, లేకుండా అర్హులైన లబ్దిదారులకు నిక్కరుసుగా సంక్షేమ ఫలాలు అందించాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, న్యూడెమక్రసి మండల కార్యదర్శి సక్రు డిమాండ్ చేశారు. అర్హులు ఎంపిక చేయాలని బుధవారం శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారమే నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా మూడు లక్షలు, బిసిరుణాలు, దళితబంధు పథకాలు అమలు చేయాలని, లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టి జోక్యాన్ని తగ్గించాలని కోరారు. అధికార పార్టి జోక్యంతో అర్హులైన నిరుపేదలకు అందాల్సిన అభివృద్ధి ఫలాలు దక్కకుండా అనర్హులకు అందడంతో నిరుపేదలు అసంతృప్తికి లోనవుతు ఆందోళన చెందుతున్నారని సూచించారు. గ్రామ పంచాయితీలలో గ్రామసభ నిర్వహించి అందరిసమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్.జి.ఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలి



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

ఎస్.జి.ఎఫ్ జోనల్ క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జోనల్ సెక్రటరీ మోహన్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల హెచ్.ఎం కె.వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 67వ ఎస్‌జిఎఫ్ జోనల్‌స్థాయి క్రీడలు రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అంశాల్లో జరిగే క్రీడాల్లో అండర్ 14,అండర్ 16విభాగాల్లో 12జట్లు బాలబాలికలు రెండురోజుల పాటు క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎస్‌జిఎఫ్ జోనల్‌సెక్రటరీగా తనను ఎన్నుకున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంప్లనాయక్, శ్రీనివాస్, వెంకన్న, రాజునాయక్, శ్రీను, కాంతారావు, సంజీవరావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, కవిత, పద్మ, సునిత, స్వప్న, శంకర్, ఇస్మాయిల్, ప్రవీణ్, సింధువర్మ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష ద్వారానే సామర్ధ్యాలు సాధ్యం



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

మాతృభాష ద్వారానే సామర్థ్యాలు సాదించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరుగుతున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణ ద్వారా ఉపాధ్యాయులందరు కూడా తమ యొక్క పాఠశాలలో విద్యార్థులు చదవడం, రాయం అనేటువంటి అభ్యసన సామర్ధ్యాలను సాదించే విధంగా కృషిచేయాలన్నారు. మాతృభాషను విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకశక్తిని అదేవిధంగా వారిలో ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీయడానికి తెలుగు ఉపాధ్యాయులందరు కృషిచేయాలన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన ఫలితాలపై ప్రతి ఒక్కరు దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం మురళి, ఎసిజిఈ రాములు, సుధాకర్, సదయ్య, ఆగుర్తి సురేష్, ప్రసాద్, హరీష్, ప్రవీణ్, ఉపాద్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట వనజీవికి ఘనసన్మానం



*మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త*

గత 14సంవత్సరాల నుండి పూర్తిస్థాయిలో మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను బుధవారం 24వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పి, అధికారులు, కౌన్సిలర్లు, విద్యార్థులను, ప్రజలను భాగస్వాములను చేసి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారన్నారు. పెరిగిపోతున్న కాలుష్యాన్ని, అంతరించిపోతున్న జీవవైవిద్యాన్ని రక్షించాలని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తున్నారని కొనియాడారు. దీనిలో భాగంగా మున్సిపల్ జీవవైవిద్య కమిటీ సభ్యులుగా ఎన్నికై మొక్కల శిక్షణ కోసం ప్రభుత్వం అనేక టూర్లకు కూడా పంపించడం జరిగిందన్నారు. ఇలాంటి వ్యక్తికి ప్రజలు కూడా తగిన ప్రోత్సాహన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం నాగరాజు, పంజా కుమార్, జగన్, అనిల్, శరత్, నాగార్జున పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు30, ప్రభాతవార్త*

అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖి. నేడు రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నెహ్రుసెంటర్‌లో రాఖీల దుఖాణాల వద్ద మహిళలు కిటకిటలాడారు. సొదరికి నాన్న తర్వాత నాన్నగా అన్న నిలబడుతాడు. రాఖీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని రహదారులన్ని రద్దీగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. ఈ యెడాది రాఖీల ధరలు కొండెక్కాయని మహిళలు అంటున్నారు. రూ.100 నుండి 1000దాకా రేట్లు ఉన్నాయని అంటున్నారు. రాఖీ పర్వదినం సందర్భంగా మెట్టినింటి నుండి సొదరి పుట్టింటికి వచ్చి తన సొదరునికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపిస్తుంది. దీంతో సొదరుడు తనకు తోచిన విధంగా కానుకలు అందజేస్తాడు. కుటుంబం అంతా కలువడంతో పండుగవాతావరణం ఏర్పడుతుంది.

## శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న డిఈవో




*మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త*

శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కరీంనగర్ డిఈవో, హుజురాబాద్ ఎంఈవోలను తక్షణమే సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపు లేకుండా కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆందోళన నిర్వహించిన పిడిఎస్‌యు నాయకులపై పాఠశాల యాజమాన్యం, పోలీసులు కుమ్మక్కై నలుగురిపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబందిత విషయం విచారణ జరిపించి యాజమాన్యంతోపాటు వారికి సహకరిస్తున్న డిఈవో, ఎంఈవోలను తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్ధి నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు30, ప్రభాతవార్త*



గత 15సంవత్సరాలుగా వివిధ శాఖల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగాల్లో విదులు నిర్వహిస్తున్న వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వారు సమ్మె చేస్తున్న దీక్షా శిభిరానికి వెళ్లి పిఆర్‌టియు తరుపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. పనికితగిన వేతనాన్ని అందజేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాంజీనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి

## ముున్సిపల్ కార్మికులకు రాఖీలు కట్టిన ఝాన్సీరెడ్డి



తొర్రూరు,ఆగస్టు 30,ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీతోనే తండాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ మహిళ మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలు వార్డుల నుండి పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.పాలకుర్తి ప్రజలకోసం మరింత సేవలు అందించడం కోసమే అమెరికాలో విలాసవంతంమైన జీవితాన్ని వదిలి ఇక్కడికి వచ్చానని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.పాలకుర్తి ప్రజలు మంత్రి ఎర్రబెల్లిని సాగనంపెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూరైనప్పటికి విద్యా,వైద్య రంగాలల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజక వర్గంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేయాలని కోరారు.రక్షాబందన్ సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని మదర్సా ఇస్లామియా అనాధాశ్రమాన్ని సందర్శించి వారికి రాఖీలు కట్టి స్వీట్లు పంచి పెట్టారు.అదే విధంగా పట్టణ మున్సిపల్ కార్మికులకు రాఖీలు కట్టి రక్షాబందన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మండల అధ్యక్షులు, జక్కుల రామ్‌రెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, చెవిటి సధాకర్,యాకూబ్ రెడ్డి,అశోక్ రెడ్డి,మేకల కుమార్, నరేందర్ రెడ్డి, రవినాయక్, జగన్,రమేష్,యూత్ నాయకులు ప్రవీణ్ కుమార్,రాజేష్,బిక్షం,సుంచు సంతోష్ పార్టీలో చేరిన వారు రాంపెల్లి రజిత,చెరుకు సోమలక్ష్మి, లక్ష్మి,రామనర్సమ్మ,సరోజన,భాగ్యమ్మ పలువురు మహిళలు చేరినారు.

# తొర్రూరు వార్త

## డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం : బిజేపి

నర్సింహులపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త



డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని బిజేపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని జయపురం శివారు బక్కతండాకు చెందిన సుమారు 15మంది బిఅర్ఎస్ కార్యకర్తలు బిజేపిలో చేరడంతో వారికి పార్టీకండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ...డోర్నకల్ నియోజక వర్గంలో బిజేపి బలోపేతానికి బానోతు ప్రబాస్ నాయక్ ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర గిరిజన మోర్చ కార్యవర్గ సభ్యులు ప్రబాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్,నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడిచేయడం హేయమైన చర్య

నర్సింహులపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త



ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకభూమిక పోషించే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు కొండబత్తిని రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా చిన్నగూడురు మండలానికి చెందిన జర్నలిస్టు అనీల్‌పై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.జర్నలిస్టుపై దాడికి నిరసనగా మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు మధు, కొమిరె యాకస్వామి,చిలమిల్ల గణేష్,నిమ్మల నరేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

పెద్దవంగర, ఆగస్టు 30, ప్రభాతవార్త
మండలంలోని పోచంపల్లి గ్రామం నుండి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బానోత్ భాస్కర్, కనుకుంట్ల వెంకన్న, సుదగాని నర్సయ్య, అశోక్, కార్తీక్, శ్రీకాంత్, రాంపల్లి హరీష్, బూడిత మల్లేష్, బానోత్ శ్రీకాంత్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి చేస్తున్న సేవలను చూసి పార్టీలో చేరామన్నారు.

## మృతకుటుంబాలను నాయకుల పరామర్శ

తొర్రూరు రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త



మండలంలోని టీక్యతండా గ్రామపంచాయతీ జగ్నతండాకు చెందిన జాటోతు శంకర్ పనుల నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా అక్కడ ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతకుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎస్టిసెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవినాయక్, మండల నాయకులు కందాటి అచ్చిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సురేష్, మొగిలి, శ్రీను, రమేష్, బీకు, ధర్మ, నవీన్, సోమన్న, గోపాతండా నాయకులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో 50కుటుంబాల చేరిక

### - గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :
మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల ఇతరపార్టీలకు చెందిన సుమారు 50కుటుంబాలు బీఆర్ఎస్‌పార్టీలో బుధవారం చేరగా.. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోమణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్‌లో రాఖీ సంబరాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :
మణుగూరు పట్టణంలోని ఎక్స్‌లెంట్ హైస్కూలు నందు బుధవారం ముందస్తు రాఖీ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ చైర్మన్ యూసఫ్‌షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ.ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

చింతకాని ప్రభాతవార్త :
ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి అన్నారు. పందిళ్ళపల్లి గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సాహిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్దే బీఆర్ఎస్ ఎజెండా అని అన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అలవాల వెంకటనర్సయ్య, రేఖం వెంకటేశ్వర్లు, అచ్చయ్య, నాగేశ్వర్‌రావు,యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## కెవిపిఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందచేత

నర్సింహులపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎంపిడిఓగా భారతి బుధవారం బాద్యతలు చేపట్టిన సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కురంది సురేష్,మందుల యాకుబ్‌లు పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

## ఇసుక తరలిస్తే కేసులు నమోదు

నర్సింహులపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త
ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఆకేరువాగు పరిసరాలైన జయపురం,రామన్నగూడెం,కౌంసల్యాదేవిపల్లి గ్రామాల్లోని ఆకేరువాగు దగ్గర ఇసుకను అక్రమంగా తరలించకుండా జేసిబి సహాయంతో కందకాన్ని తీసి రహాదారిని మూసివేశారు.






# యుఎస్‌పిసి మహాధర్నాను విజయవంతం చేయాలి



కొత్తగూడ ఆగస్టు 30 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో సెప్టెంబర్ 1 చేపడుతున్న యుఎస్‌పిసి మహాధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్ కోరారు. ఈమేరకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపడుతున్న మూడవ దశ మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హారుకావాలని కోరారు. సిపిఎస్ రద్దు, పదోన్నతుల బదిలీలు, 317 జీవో సమస్యలు, రెండవ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు ఐఆర్ ప్రకటించడం, సీఎం హామీ ఇచ్చిన 5571 పిఎస్ హెడ్మాస్టర్ల మంజూరు ఉత్తర్వులు, పండిట్, పీటీలకు పదోన్నతులు, ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్‌కు సంబంధించిన ముఖ్యమైన సమస్యల సాధన కొరకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు ఇ.లక్ష్మయ్య, మండల అధ్యక్షులు చాట్ల పొట్టయ్య, డి.సుధాకర్, యాప.బ్రహ్మయ్య, జుమ్మాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సివైఎస్ఎస్ మండల కమిటి ఎన్నిక



కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం ఛాత్ర యువ సంఘర్ష్ సమితి (సివైఎస్ఎస్) కేసముద్రం మండల కమిటి ఎన్నిక బుధవారం నిర్వహించారు. ఈమేరు ఎన్నిక వివరాలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్‌బాబు వెల్లడించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఆగె మధు, హరిలతో పాటు 21 మందితో కూడిన కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యమై పోయిందని ఆరోపించారు. విద్యా ర్థరంగ సమస్యలపై పోరాటాలు చేయడమే తమ సివైఎస్ఎస్ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల ను వెంటనే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలలు మౌలిక వసతులకు దూరంగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు పూర్తి చేయడంలో చోటు చేసుకుంటున్న జాప్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. కార్పోరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా నాయకులు గుగులోతు శంకర్, నల్లకుంట

## ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగహన



గూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఓటు హక్కు వయసు వచ్చిన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని, రాజ్యాంగ పరంగా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. 'క్రమ బద్ధమైన ఓటరు విద్య-ఎన్నికల విద్య-భాగస్వామ్యం' (ఎస్‌విఇఇపి)అనే అంశంపై గూడూరు ప్రభుత్వ కళాశాలలో ఆ కళశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడారు. ఓటరు నమోదు ఆవశ్యకతను వివరించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులు కూడా ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని, ఓటు హక్కు వయసు ఉండి ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోకుండా ఉన్న వారికి అవగాహన కలిగించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కొరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌విఇఇపి నోడల్ అధికారి, కేసముద్రం తహసిల్దార్ నరేష్ పాల్గొన్నారు.

## ఎండిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం

గూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త



రోడ్డు పక్కన ఎండిపోయి ఉన్న చెట్ల ద్వారా ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గూడూరులో పాకాలవాగు వైపు వెళ్లే నెక్కొండ రోడ్డుపై ఒక చోట రోడ్డు పక్కన ఉన్న రెండు చెట్లు ఎండిపోయి ఎప్పుడు ఏ గాలివానాటికి విరిగి పడతాయోనని ఆ ప్రాంత వాసులు భయపడుతున్నారు. ఒకప్పుడు అవి ఆ మార్గంలో వెళ్లే వారికి నీడనిచ్చిన చెట్లే అయినప్పటికి ఇప్పుడు అవి ఎండిపోయి మోడువారి ఉండడం వల్ల ఎప్పుడు విరిగిపడతాయో తెలియని పరిస్థితి ఉంది. రోడ్డు వెంట ఉన్న రెండు ప్రధాన విద్యుత్ లైన్లకు కూడా ఈ చెట్ల వల్ల ప్రమాదం పొంచి ఉందని చెపుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు ఈ ఎండిన చెట్లపై దృష్టి సారించి ఎలాంటి ప్రమాదం జరగకముందే వాటిని తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## కేసముద్రంలో క్రీడా నిర్వహణ సమావేశం

కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ జోనల్ స్థాయి క్రీడలకు సంబంధించి బుధవారం కేసముద్రంలో క్రీడా నిర్వహణ సమావేశం నిర్వహించారు. క్రీడా వ్యాయామ ఉపధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్‌జిఎఫ్ఐ జోనల్ కార్యదర్శి ఎంపిక నిర్వహించారు. మండలానికి చెందిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు పి.రామయ్యను జోన్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. కేసముద్రంలో జోనల్ క్రీడల నిర్వాహణ గురించి ఈ సమావేశంలో చర్చించగా పలువురు తమ సూచనలు, సలహాలు అందజేసారు. కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలకు చెందిన వివిధ యాజమాన్యాల పాఠశాలల పిఢిలు, పిఇటిలు పాల్గొన్న ఈ సమావేశం పిడి నాగయ్య అధ్యక్షతన స్టేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా కొమ్ము రాజేందర్, జి శ్రీను, సిహెచ్ ఐలయ్య, భిక్షపతి, కొప్పుల శంకర్, బి కిషన్, జ్యోతి, కవిత, నసీరుద్దీన్, మధుకర్, లలిత పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త

కేసముద్రం పట్టణంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన ఎండి హుసేన్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బిఆర్ఎస్‌పార్టీ టౌన్‌శాఖ ప్రతినిధులు బుధవారం పరామర్శించారు. ఈమేరకు కుటుంబ సభ్యులకు బియ్యం, నగదు అందజేసారు. బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్‌తో పాటు శివనాగమణి, నజ్జు, ఆగె వెంకన్న, తారాల వెంకన్న, నరసింగం, వెంకటేశ్వర్లు, బాలు పాల్గొన్నారు.

## పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చెయ్యాలని, పేస్కేలు అమలు, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో ఏకశిల పార్క్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ కార్యాలయాల్లో జిల్లాల, మండల స్థాయిలో భవిత కేంద్రంలో, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో వివిధ హోదాల్లో 21వేలకు పైగా కాంట్రాక్ట్ ఉద్యోగుము గత 15 ఏళ్లగా పనిచేస్తున్నారి, విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మా వంతు కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ఆదుకోవాలన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటాం



కేసముద్రం రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు భూక్య మురళీనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కేసముద్రం విలేజ్‌లో ఇటీవల మరణించిన తోట ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ నాయకులు సారయ్య, కాటం రాంరెడ్డి, చిట్ల రవి, గుండు గోపాల్, సంపత్, మహేందర్, రాజు, రమేష్, అనిల్, యాకుబ్, రమేష్, చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీలకు భలే గిరాకి



కొత్తగూడ ఆగస్టు 30 ప్రభాతవార్త

ప్రతి ఇంటి ఆడపడుచులు అందరు అన్నలకోసం చెల్లెలు తపనపడే గొప్ప పండగా రాఖీ పండగని నేడు జరిగే రాఖీ పండుగకు అన్నల వద్దకు వెల్లేందుకు మండల కేంద్రంలో బుధవారం వివిధ షాపుల్లో స్వీట్ హౌజ్‌లందూ ఎప్పుడు లేని విధంగా కొనుగోలు చేశారు. దీంతో షాపులకు భలేగిరాకి నెలకొంది. నిండుమనస్సుతో అన్నయ్యకు కట్టె రాఖీని రక్షా బంధంగా నిరూపిస్తారు. దాంతో చెల్లెలు చూపించిన ప్రేమకు ప్రతీకగా అన్నయ్యలు ఏదో ఒకరూపమున బహుమతిని అందజేస్తారు.

## బిజెపి నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

గూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త

పాలకవర్గాల అధికార నిరంకుశత్వానికి నిరసనగా బిజేపి ఆధ్వర్యంలో సూర్యపేటలో తలపెట్టిన కార్యక్రమానికి తరలివెళ్లడానికి సిద్ధమవుతున్న బిజేపి నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామికమని బిజేపి జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ దార ప్రసాదరావు అన్నారు. సూర్యాపేట కార్యక్రమ నేపథ్యంలో ప్రసాదరావును, మండల అధ్యక్షుడు బింగి సాయిరాంలను గూడూరు పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో బిజేపిని ఆపలేరని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. పాలకుల అధికార దురహంకారాన్ని అణచివేసేందుకు డాక్టర్ ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో బిఎస్‌పి ప్రజా ఉద్యమం చేపట్టిందని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తుందని అన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులను బిఎస్‌పి తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.

## వల్మీడి శ్రీసీతారామచంద్రస్వామి

# దేవాలయ పునః ప్రతిష్టాపనకు భారీ ఏర్పాట్లు

### సెప్టెంబరు 4న సీఎం కేసీఆర్, చిన్నజీయర్ స్వామి రాక.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
వాల్మీకి పుట్టిన ఊరుగా ప్రతీతి చెందిన వల్మిడిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహాల పునః ప్రతిష్ఠాపన ఆలయ పునః ప్రారంభ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా జరగనుది. ఇందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని, నాలుగురోజులపాటు జరిగే ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకోసం అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. ఆ నాలుగు రోజులపాటు వల్మిడి రాములోరి గుట్ట మీదే కాదు ఆ వల్మీడి గ్రామంతో సహా చుట్టుముట్టు గల అన్ని గ్రామాల్లోను పండుగ వాతావరణం ఉట్టిపడేలా మామిడి తోరణాల అలంకరణలు జరగనున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

బుధవారం వల్మిడి గుట్టమీద జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడికి కూతవేటు దూరంలోనే మహాకవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతనల జన్మస్థానాలు ఉన్నాయని, ఇంత పురాతన సాహిత్య చరిత్ర ఉన్న ప్రాంతం ఈ భూమి మీద మరొకటి లేదని, ఇంత గొప్ప చారిత్రాత్మక ప్రాంతానికి తాను ఎమ్మెల్యేగా ఉండటం అదృష్టం అన్నారు. ఆలయంలోని విగ్రహాల పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 1వ తేదీనుంచి 4వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వాముల వారి విగ్రహల పునః ప్రతిష్టాపన జరగనుండగా అత్యద్భుతంగా తీర్చిదిద్దిన కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని తెలిపారు. మంత్రులు హరీష్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు రానున్నారని తెలిపారు. ఇక్కడి ప్రతియేటా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, వల్మిడిలో తలంబ్రాలు పడిన తరువాతనే భద్రాచలంలో తలంబ్రాలు పడతాయని ప్రతీతి. ఇంత గొప్ప దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తేవాలని సంకల్పించానన్నారు. సీఎం కేసీఆర్ అండగా నిలిచారని, అడిగిన వెంటనే నిధులు ఇచ్చి ప్రోత్సహించారన్నారు.

రూ.ఐదుకోట్లతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్దరణ కార్యక్రమం ప్రారంభమైందని మంత్రి తెలిపారు. అదేరోజు సీఎం చేతుల మీదుగా వల్మిడి శ్రీసీతారామచంద్రస్వాఇ దేవాలయ పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రూ.25కోట్లతో పాలకుర్తిలో నిర్మిస్తున్న పర్యాటక హోటల్ శంకుస్థాపన, మిషన్‌భగీరథ అతిథి గృహం ప్రారంభోత్సవం, బమ్మెర, పాలకుర్తిలోని మరికొన్ని కార్యక్రమాలకు ఒకేచోట నుంచి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎం.ఎల్.హెచ్.పి.ఎస్‌కి ఒక్కరోజు శిక్షణ



**మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త**
జిల్లాలో ఉన్న మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కి పాలియేటివ్ కేర్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి అంబరీష బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెడ్‌రిటన్ పెషంట్స్, క్యాన్సర్‌తో బాధపడుతున్న పెషంట్స్‌ని ఏ విధమైన ఆరోగ్యసేవలు, వ్యాదిగ్రస్తున్ని ఇంటి వద్దనే చికిత్స అందించాలన్నారు. హైరిస్క్ పెషంట్‌లను జిల్లాకేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్‌కు పంపించాలని కోరారు. మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలలో క్వాలిటీగా అందించాలని సూచించారు. ఇప్పటి నుండి ప్రతి నెల వారి సేవలను సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ అనిత మిడ్‌లెవల్ హెచ్‌పిలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరీ, రాజ్‌కుమార్, డిఐఓ కెవి రాజు, ఎన్సిడి కోఆర్డినేటర్, శ్రీనివాస్, డిడిఎం రాజ్‌కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచండి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా



**ప్రభాతవార్త– హన్మకొండ:**
ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుదవారం ల్యాండ్రోమార్ట్, సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల పురోగతి పనులను, జీడబ్ల్యూఎంసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషతో కలిసి గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్, పోతననగర్‌లో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న ల్యాండ్రోమార్ట్, సెంకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటి పథకం కింద మూడు కోట్ల రూపాయల వ్యవయంతో ఏర్పాటు చేస్తున్న లాండ్రోమార్ట్ పనుల్లో మిషనరీ ఇన్స్టాలేషన్ సివిల్ వర్క్ పూర్తయ్యాయని, ఎలక్ట్రికల్ ఇంకను మిగిలి ఉన్న ఫర్నీషింగ్ గనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు. రెండు కోట్ల రూపాయల వ్యవయంతో ఏర్పాటు చేస్తున్న సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులలో సివిల్ వర్క్ పూర్తయిందని, వెంటనే యంత్రాలను భిగించాలని, ట్రాన్స్పోర్టేషన్‌కు వెనుక భాగంలో గల నాలాకు రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయాలని, ఇరువైపులా మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని ఈ సందర్భంగా అధిఆకరులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఈహెచ్‌వో డాక్టర్ రాజేష్, ఈఈలు రాజయ్య, సంయ్‌కుమార్, స్మార్ట్ సిటి పీఎంఈ ఆనంద్ ఓలేటి, అసిస్టెంట్ ఇంజనీర్, గుత్తేదారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు మహార్దశ

### బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం
### కుటుంబ అవినీతి పాలనను తరిమికొడుదాం
### నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మురళీనాయక్

**మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త**
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని తద్వారా ఎస్సి, ఎస్టిలకు మహార్ధశ పట్టనుందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కుటుంబ అవినీతి పాలనను తరిమికొట్టాలని మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ పిలుపునిచ్చారు. ఇటీవల చేవేళ్ల కాంగ్రెస్ సభలో ఎస్సి, ఎస్టి ప్రజాడిక్లరేషన్ చేసిన సందర్భంగా బుధవారం మున్సిపాలిటి పరిధిలో నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కోర్టు ఎదురుగా అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిక్లరేషన్‌లో ఎస్సిలకు 19శాతం రిజర్వేషన్ పెంపు, అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సి, ఎస్టి కుటుంబాలకు 12లక్షల ఆర్థికసాయం, ప్రభుత్వ, కాంట్రాక్టుల్లో ఎస్సిలకు 18శాతం, ఎస్టిలకు 12శాతం రిజర్వేషన్ పెంపు, ఇల్లులేని ఎస్సి,ఎస్టి కుటుంబాలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.6లక్షలు, బీదల భూములను లాక్కొను అసైన్డ్ భూములను లబ్ధిదారులకు తిరిగి ఇవ్వడం, అర్హులందరికి పొడుపట్టాలు పంపిణీ, ప్రతిగూడెం, తండా పంచాయతీలకు సంవత్సరానికి రూ.25లక్షలు, ఎస్సి, ఎస్టి ఉపకులాల కార్పోరేషన్‌ల ఏర్పాటుకు రూ.750కోట్లు, ఎస్టిల కోసం మూడు కార్పోరేషన్, ఒక్కో కార్పోరేషన్‌కు రూ.500కోట్లు, 9సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఎస్సి, ఎస్టి విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టిలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పడం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో నిజాం పాలన సాగిస్తున్న సిఎం కేసీఆర్‌ను గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. అర్హులైన వారికి కాకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బిసిబంధులో వార్డుల వారిగా వారు నిర్ణయించి ఎమ్మెల్యేకు నివేదిక ఇస్తే ఎమ్మెల్యే తన అనుచర వర్గానికే బిసిబంధు కేటాయించారని ఇది అత్యంత దారుణమన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కూడా బిఆర్ఎస్ నాయకులు ఇచ్చి పతకాన్ని నీరుగార్చారన్నారు. ఎమ్మెల్యే ఎవరి పేరు చూపిస్తే అధికారులు వారికే కేటాయించారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పొడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వగా బిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం భూములను లాక్కొని తూతూ మంత్రంగా కొందరికి ఇచ్చి మేమే ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లో పడ్డాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగభృతి కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తున్నామన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆశీస్సులతో పార్టీ టికెట్ నాకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ అధ్యక్షుడు రజినికాంత్, కంబాలపల్లి మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శ్రీనివాస్, పోతురాజు, నరేష్, సురేష్, చెలమల నారాయణ, భూక్య సునిల్, మహిళలు స్వర్ణలత, విజయలక్ష్మి, గార్లపాటి సాయితేజ, శ్రీను, రవి, వార్డు కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయుడి ఉదారత

### 17వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు సుమన్

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**
బ్లడ్ డొనర్ మరియు మోటివేటర్, సామాజిక సేవకుడు, ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ హనుమకొండలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటి బ్లడ్ బ్యాంకులో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని తలసీమియా పిల్లల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 17వ సారి రక్తదానం చేయడం జరిగింది. తను రక్తదానం చేయడంతో పాటు రక్తదానం మీద ఎంతోమందికి అవగాహన కల్పించడం, వారిచే రక్తదానం చేయించడం, వాటితో పాటు అనేక అనాధాశ్రమాలు, వృద్దాశ్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన గజ్జెల సుమన్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు, బొట్టు కమలాకర్, అలువల పృథ్వీ, మునిగాల రాంప్రసాద్, ఉప్పరపల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.